తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
14 నవంబర్2024
సంపుటి : 02
సంచిక : 150
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





## దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

ఈ చర్య పూర్తిగా చట్ట విరుద్ధం

- జడ్జిలా వ్యవహరించే అధికారం లేదు
- ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుంది
- నిందితులు అయినంత మాత్రాన ఇళ్లు కూల్చేస్తారా
- రాష్ట్రాల బుల్డోజర్ న్యాయంపై సుప్రీం ఆగ్రహం
- చర్యలు తీసుకునే అధికారులపై పెనాల్టీ
- ఆక్రమణదారులకు తీర్పు వర్తించదు
- సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు...

(తరంగాలు)న్యూఢిల్లీ,
బుల్డోజర్ల న్యాయంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎగ్జిక్యూటివ్ అధికారులు న్యాయ ప్రక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితులను దోషిగా చిత్రీకరించలేమని, దాని ఆధారంగా వాళ్ల ప్రాపర్టీలను నాశనం చేయడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. కేవలం నిందితులో లేక దోషులో అయినంతమాత్రానా, వాళ్ల ఇండ్లను కూల్చడం రాజ్యాంగవ్యతిరేకమే అవుతుందని సుప్రీంకోర్టు చెప్పింది. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారి

-మిగతా 3 లో



## ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

- దేశీయంగా మరో 75వేల మెడికల్ సీట్ల పెంపు
- పేదలకు ఆరోగ్యం చేరువ చేయాలన్న లక్ష్యం
- దర్భంగా ఎయిమ్స్ శంకుస్థాపనలో ప్రధాని మోడీ

(తరంగాలు)పాట్నా,
త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటు లోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రయత్నాలు ప్రారంభించామని అన్నారు. దేశీయ భాషల్లో వైద్యవిద్య వల్ల సామాన్యులకు అందుబాటులోకి రావడమే గాకుండా, వైద్య సేవల్లో నాణ్యత

-మిగతా 3 లో



## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,
ఈ నెల 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు నగరంలో భారత రాష్ట్రపతి ముర్ము పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు.

-మిగతా 3 లో

## సీఎం రేవంత్‌ది తుగ్లక్ పాలన



- రేవంత్ భరత్ పట్టడం ఖాయం
- వారి అల్లుళ్ల ప్రయోజనాల కోసం ఫార్మా విలేజ్‌లు
- ఫార్ములా వన్ గురించి కనీస నాలెడ్జ్ కూడా లేదు
- రేవంత్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్

(తరంగాలు) హైదరాబాద్,
సీఎం రేవంత్‌రెడ్డి తుగ్లక్ విధానాల వల్ల రాష్ట్రంలో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి.. సీఎం రేవంత్ కుటుంబ సభ్యులపై వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ విధానాల వలనే లగచర్ల ఘటన జరిగిందన్నారు. కొడంగల్ నుంచే సీఎం రేవంత్ రెడ్డి భరతం పడుతామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిది అరెస్ట్ కాదు..

-మిగతా 3 లో



## కుంచించుకుపోయిన బతుకమ్మకుంట

-వ్యర్థాలతో నింపి ఆక్రమించినట్లు గుర్తింపు

-కూల్చివేతలు ఉండవన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్,
నగరంలోని బతుమ్మకుంట కుంచించుకుపోయింది. వ్యర్థాలతో నింపి ఆక్రమించినట్లు గుర్తించారు. అయితే ఇక్కడి నిర్మానాల జోలికి వెళ్లరాదని హైడ్రా నిర్ణయించింది. అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. దాని పునరుద్ధరణపై స్థానికులతో

-మిగతా 3 లో



## మణిపూర్‌లో చల్లారని హింస

మరోమారు కర్ఫ్యూ విధించిన అధికారులు

ఇంఫాల్
మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగడం ఆందోళన కలిగించే అంశం. గత ఏడాదిగా మణిపూర్ ఆందోళనలు కొలిక్కి రావడం లేదు. ఈ క్రమంలో తాజా ఘటనల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించినట్లు అధికారులు తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో

-మిగతా 3 లో



## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారులపాలు


- వారం రోజులుగా కొనుగోళు కేంద్రాల వద్దనే ధాన్యం
- బోనస్ మాట దేవుడెరుగు.. కొనే నాథుడే లేడు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

(తరంగాలు)హైదరాబాద్,
క్వింటాల్‌కు రూ. 500 ఇస్తానన్న సీఎం రేవంత్ బోనస్ మాట దేవుడెరుగు.. కనీసం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడే లేడని మాజీ మంత్రి హరీశ్‌రావు

-మిగతా 3 లో

## వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

- కుట్రలు చేసిన బిఆర్ఎస్‌ను వదిలేది లేదు
- ఎవరున్నా కఠినంగా శిక్షించి తీరుతాం
- దాడులతో రాష్ట్రాన్ని అప్రతిష్ట చేసే యత్నం
- దాడిని కెసిఆర్ ఎందుకు ఖండించడం లేదు
- దాడులు చేస్తే మిన్నకుంటామనుకుంటే మూర్ఖత్వమే
- రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బిఆర్ఎస్‌కు ఇష్టం లేదు
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమాలు రావాల్సిందే
- వేర్వేరుగా ఘాటుగా హెచ్చరించిన భట్టి,కోమటిరెడ్డి, పొంగులేటి



(తరంగాలు) హైదరాబాద్,
వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా, పట్నంకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామంలో జరిగిన ఘటనపై దర్యాప్తు వేగవంతం చేసింది. బిఆర్ఎస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రులు హెచ్చరించారు. ఇప్పటికే ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు ఘాటు హెచ్చరికలు చేశారు.

-మిగతా 3 లో

# పట్నం నరేందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్



హైదరాబాద్(తరంగాలు)

భారాస నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. అనంతరం న్యాయస్థానం అతనికి ఈనెల 27 వరకు రిమాండ్ విధించింది. దీంతో నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించనున్నారు. లగచర్ల ఘటనలో మంగళవారం 16 మందిని రిమాండ్‌కు తరలించిన పోలీసుల.. బుధవారం మరో నలుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో ప్రధాన నిందితుడు సురేశ్ సోదరుడితో పాటు మరో ముగ్గురు ఉన్నారు.

# బాలికపై సర్పంచ్ అత్యాచారం



అమరావతి, (తరంగాలు)

ఏపీలోని కర్నూలు జిల్లాలో దారుణం జరిగింది. 8వ తరగతి చదువుతున్న బాలికపై గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్‌తోపాటు మరో ఇద్దరు అత్యాచారానికి ఒడిగట్టారు. జిల్లాలోని కోసిగి మండలం కడదొడ్డిలో ఇంట్లో నిద్రిస్తున్న బాలికపై సర్పంచ్ హుసేనితో పాటు మరో ఇద్దరు అత్యాచార యత్నం చేశారు. బాలిక, ఆమె తాత కేకలు వేయడంతో ఆ ముగ్గురు అక్కడి నుంచి పారిపోయారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు సర్పంచ్, మరో ఇద్దరు నిందితులపై పోక్సో కేసు నమోదు చేశారు. నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు ఆందోలన నిర్వహించారు.

# అధికారులపై దాడి ఘటనలో ఎంతటి వారైనా ఉపేక్షించం

-కసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- రైతులను ఇబ్బంది పెడితే మిల్లర్లపై ఎస్మా ప్రయోగిస్తాం

-పత్తి కొనుగోళ్లపై స్పందించని కేంద్రమంత్రులు: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ (తరంగాలు)

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌పై దాడి ఘటనపై సమగ్ర విచారణ జరుపుతున్నామని, దీని వెనుక ఎంత పెద్దవారు ఉన్నా వదిలి పెట్టేది లేదని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్‌పై దాడిని తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నాయకుడు.. పలు కేసుల్లో నిందితునిగా ఉన్న సురేష్ పథకం ప్రకారం అధికారులపై దాడి చేయడం సిగ్గు చేటన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం కలెక్టర్‌ను పిలిపించి దాడికి పాల్పడ్డారని చెప్పారు. కాళేశ్వరం, మల్లన్న సాగర్, కొండపోచమ్మ వంటి అవసరం లేని ప్రాజెక్టులకు భూసేకరణ జరిగినప్పుడు ప్రజలకు ఇబ్బంది కలిగినా ప్రభుత్వాన్ని బతిమిలాడారే తప్ప ఏ రోజూ దాడులకు పాల్పడలేదని గుర్తు చేశారు.

## రైతులను ఇబ్బంది పెడితే ఎస్మా

కొందరు స్వార్థపరులైన మిల్లర్ల కారణంగా ధాన్యం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇబ్బంది పెట్టే మిల్లర్లపై ఎస్మా కేసులు పెడతామని మంత్రి హెచ్చరించారు. సహకరించే మిల్లర్లను ప్రోత్సహిస్తామన్నారు. ఇప్పటికే 60 నుంచి 70శాతం ధాన్యాన్ని కొనుగోలు చేశామని, వారం రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారు. నామమాత్రం 10శాతం బ్యాంక్ గ్యారంటీతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం మిల్లర్లతో చెప్పినా, వారు రైతులకు సహకరించకుండా ఇబ్బందులు పెడుతున్నారని, అలాంటి వారిపై అవసరమైతే ఎస్మా కేసులు పెడతామని అన్నారు. పత్తి కొనుగోళ్లపై రైతులు ఇబ్బందులు పడుతున్నా కేంద్ర మంత్రులెవరూ ఈ విషయంపై మాట్లాడం లేదని విమర్శించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడి చేసినవారికి తాము అండగా ఉంటామనేలా బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

# లైంగిక దాడి నిందితుడిని బహిరంగంగా ఉరి తీసిన ఇరాన్



టెహరాన్ (తరంగాలు)

లైంగిక దాడి నిందితుడిని ఇరాన్ బహిరంగంగా ఉరి తీసింది. గత రెండు దశాబ్దాల కాలంలో అనేకమంది మహిళలపై లైంగిక దాడికి పాల్పడి, దోషిగా తేలిన మహ్మద్ అలీ సలామత్ (43) కు ఉరిశిక్షను అమలు చేసినట్టు బుధవారం ప్రభుత్వ మీడియా తెలిపింది. అక్టోబరు ప్రారంభంలో ఇరాన్ సుప్రీం కోర్టు సలామత్ ఉరిశిక్షను ధృవీకరించడంతో మంగళవారం తెల్లవారు జామున హమెదాన్ నగరంలోని శ్మశాన వాటికలో ఈ శిక్షను అమలు చేసినట్లు ఇరాన్ ప్రభుత్వ వార్తా పత్రిక పేర్కొంది. నగరంలో మందుల దుకాణం, జిమ్‌ను నిర్వహించే సలామత్ తమపై లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ దాదాపు 200మంది మహిళలు ఫిర్యాదు చేశారు. గత 20ఏండ్ల కాలంలో ఈ నేరాలకు ఆ వ్యక్తి పాల్పడ్డాడు. ఈ కేసుల్లో చాలావాటిల్లో బాధితులను పెళ్ళి చేసుకుంటానని నమ్మించి లేదా వారితో డేటింగ్ చేసి తర్వాత వారిపై అత్యాచారానికి పాల్పడ్డాడని మీడియా వార్తలు తెలిపాయి. బాధితుల్లో కొందరికి అబార్షన్ మాత్రలు కూడా ఇచ్చాడని ఆరోపణలు వచ్చాయి. ఇరాన్‌లో ఈ మాత్రలు నిషేధం. ఈ ఏడాది జనవరిలో సలామత్‌ను అరెస్టుచేశారు. ఆ వెంటనే వందలాదిమంది మహిళలు నగరంలోని న్యాయశాఖ కార్యాలయం వద్దకు చేరి సలామత్‌కు ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు.

# మరోమారు మహారాష్ట్ర ప్రచారంలో సిఎం రేవంత్

ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొనే ఛాన్స్



న్యూఢిల్లీ,(తరంగాలు)

రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో వున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోమారు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనబోతున్నారు. అక్కడ కాంగ్రెస్ కూటమికి ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే ఓ మారు ప్రచయారం నిర్వహించారు. ఢిల్లీలోనే ఉన్న సిఎం బుధవారం రాత్రి మహారాష్ట్రకు చేరుకుంటారు. మంగళవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆయన హస్తిన పర్యటనకు బయలుదేరారు. మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికలు, కుల గణన వంటి కీలక అంశాలపై కాంగ్రెస్ పెద్దలతో చర్చలు జరిగాయి. అనంతరం సీఎం రేవంత్ రాత్రి ఢిల్లీలోనే బస చేశారు. అనంరతం బుధవారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు బయలుదేరారు. మహారాష్ట్రలో ఇండియా కూటమి తరఫున ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు వారం రోజులు మాత్రమే సమయం ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో తన ప్రచారంలో ముందుకు తీసుకెళ్లిన రేవంత్ రెడ్డికి ఉన్న క్రేజ్‌ను ఉపయోగించుకునేందుకు మహాకూటమి నేతలు సిద్ధమయ్యారు. తెలంగాణ తరహాలో సక్సెస్ మంత్రం సిద్ధం చేయాలని మహా అఘాది నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రచార వ్యూహాలు, అనుసరించాల్సిన విధివిధానాలను కూటమి నేతలకు వివరించనున్నారు. మహారాష్ట్రలో ర్యాలీలు, రోడ్లు, షోలు, కార్నర్ మీటింగ్‌లకు సంబంధించిన కార్యక్రమాలను నేతలకు సీఎం వివరించనున్నారు. అక్కడ ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొననున్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. మహాకూటమి తరఫున భారీ ర్యాలీలు, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్ లు ప్లాన్ చేస్తున్న తరుణంలో వచ్చే వారం సీఎం మరోసారి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లనున్నట్లు విశ్వసనీయ సమాచారం. –

# జమ్ముకశ్మీర్ పెరుగుతున్న ఉగ్ర కార్యకలాపాలు

-స్థానికుల నుంచి సహకారం అందుతుందని సైనికుల అంచనా

-భద్రత కట్టుదిట్టం చేసిన అధికారులు



జమ్ముకశ్మీర్, (తరంగాలు)

జమ్మూ కశ్మీర్‌లో విదేశీ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఉగ్రవాదుల కార్యకలాపాలతో పాటు రిక్రూట్‌మెంట్‌లు నిర్వహించే పద్ధతుల్లో సైతం మార్పులు కనిపిస్తున్నది. సరిహద్దుల్లోకి చొరబడడం మాని అంతర్గత ప్రాంతాల్లో దాక్కొని దాడులకు తెగబడుతున్నారు. ఉగ్రవాదులకు స్థానికంగా తక్కువ మంది మాత్రమే సహకారం అందిస్తున్నట్లుగా సైన్యం వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లో 119 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారని నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో 79 మంది పీర్ పంజాల్‌లో ఉన్నారు. 18 మంది స్థానికులు, 61 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నట్లు అంచనా. పీర్ పంజాల్‌కు దక్షిణాన 40 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇందులో 34 మంది పాకిస్థానీలు కాగా.. ఆరుగురు స్థానిక ఉగ్రవాదులు ఉన్నారు. సమాచారం మేరకు.. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 25 ఉగ్రవాద ఘటనలు రికార్డయ్యాయి. ఈ ఘటనల్లో 24 మంది జవాన్లు అమరులయ్యారు. గతేడాది ఈ సంఖ్య 27గా ఉన్నది. ఈ ఏడాది 61 మంది ఉగ్రవాదులు హతమవగా.. ఇందులో ఇంటీరియర్‌లో 45 మంది.. నియంత్రణ రేఖ వద్ద 16 మంది మరణించారు. ఇందులో 21 మంది పాక్ ఉగ్రవాదులు ఉన్నారు. ఇక నార్తర్న్ కమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎంవీ సుచీంద్ర కుమార్ వైట్ నైట్ కార్ప్స్‌ని సందర్శించారు. సైనిక సన్నద్ధతపై సమీక్షించారు. అప్రమత్తంగా ఉంటూ ఉగ్రవాదుల కోసం ఆపరేషన్ ముమ్మరం చేయాలని భద్రతా బలగాలను ఆదేశించారు. ఉగ్రవాదుల ఆచూకీ కోసం సైన్యం ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తూ వస్తోన్నది. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో వృత్తి నైపుణ్యం, అప్రమత్తత పాటించాలని నార్తర్న్ కమాండ్ చీఫ్ ఆర్మీని కోరినట్లు ఆర్మీ సోషల్ మీడియా ద్వారా పేర్కొంది. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా.. ఆదివారం కిష్త్వార్‌లోని కేష్వాన్ అడవుల్లో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన జేసీఓ రాకేశ్‌కుమార్ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. అలాగే, మరో ముగ్గురు సైనికులు గాయపడ్డారు.

# కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు తప్పుడు ప్రకటనలు ఇవ్వకూడదు

--మౌలిక సదుపాయాలు కచ్చితంగా ఉండాలి

-- కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు




న్యూఢిల్లీ (తరంగాలు)

కోచింగ్ రంగంలో వినియోగదారుల హక్కులను పరిరక్షించడం, పారదర్శకతను కొనసాగించడం కోసం ఒక ముఖ్యమైన చర్యగా సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) మార్గదర్శకాలు విడుదల చేసింది. కోచింగ్ సెక్టార్‌లో తప్పుదారి పట్టించే ప్రకటనల సమస్యను పరిష్కరించడానికి సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసింది. కోచింగ్ సెక్టార్‌లో తప్పుదోవ పట్టించే ప్రకటనల నివారణకు మార్గదర్శకాలపై అప్పటి సీసీపీఏ చీఫ్ కమిషనర్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్, ట్రైనింగ్, విద్యా మంత్రిత్వ శాఖ, లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, నేషనల్ లా యూనివర్సిటీ (ఎన్ఎల్‌యూ) ఢిల్లీలతో కమిటీ ఏర్పాటు చేసింది.

మార్గదర్శకాలుజి

1. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు తప్పుడు ప్రకటనలు ఇవ్వడం నిషేధం. అందించే కోర్సులు, వాటి వ్యవధి, ఫ్యాకల్టీ అర్హతలు, ఫీజులు, రీఫండ్ విధానాలు. ఎంపిక రేట్లు, విజయ కథనాలు, పరీక్ష ర్యాంకింగ్‌లు, ఉద్యోగ భద్రత వాగ్దానాలు, హామీ ఇస్తూ అడ్మిషన్లు, అధిక పరీక్ష స్కోర్లు, హామీ ఎంపికలు లేదా ప్రమోషన్లు వంటివి నిషేధం.

2. నాణ్యత ప్రమాణాల గురించి తప్పుదారి పట్టించే ప్రాతినిధ్యాలు ఖచ్చితంగా నిషేధం. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు తమ మౌలిక సదుపాయాలు, వనరులు, సౌకర్యాలను కచ్చితంగా సూచించాలి.

3. కోచింగ్ సెంటర్‌లు విద్యార్థుల పేర్లు, ఫోటోలు లేదా టెస్టిమోనియల్‌లను వారి రాతపూర్వక అనుమతి లేకుండా ప్రకటనలలో ఉపయోగించకూడదు. ముఖ్యంగా విద్యార్థి విజయం సాధించిన తరువాత మాత్రమే ఈ సమ్మతిని పొందాలి. ఒత్తిడిని తగ్గించడానికి ఈ నిబంధన ఉద్దేశించబడింది. ఎందుకంటే తరచుగా ఇటువంటి ఒప్పందాలపై సంతకం చేయడానికి ముందుకొస్తారు.

4. కోచింగ్ సెంటర్‌లు ప్రకటనలలో విద్యార్థి ఫోటోతో పాటు పేరు, ర్యాంక్, కోర్సు వివరాలు వంటి ముఖ్యమైన సమాచారాన్ని బహిర్గతం చేయాలి.

# దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

(మొదటి తరువాయి)

ఇండ్లను అక్రమంగా కూల్చుతున్నారని వేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు న్యాయవిచారణ చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుల్లో తీర్పును ఇచ్చింది. నిందితుల ఇండ్లను కూల్చడం రాజ్యాంగ వ్యతిరేకం అని, అలాంటి చర్యలకు పాల్పడిన అధికారులపై పెనాల్టీ వేయాలని కోర్టు సూచించింది. నిందితులు, దోషులకు కొన్ని హక్కులు ఉంటాయని కోర్టు చెప్పింది. ఈ క్రమంలో బుల్డోజర్ల న్యాయంపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. రాత్రికి రాత్రే మహిళలు, చిన్నారులను వీధుల్లో చూడడం సంతోషకరమైన అంశం కాదు అని కోర్టు వెల్లడించింది. ఇండ్లను, అక్రమ ప్రాపర్టీలను ధ్వంసం చేసే పక్రియను వీడియో తీయాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రజాభూమిలో అక్రమ నిర్మాణం చేపడితే తమ ఆదేశాలు ఆ కేసుల్లో అమల్లోకి రావు అని కోర్టు తెలిపింది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల స్థిరాస్తులను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధర్మాసనం హెచ్చరించింది. కూల్చివేత పక్రియలో నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే, ఆ ఆస్తి పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల జీతం నుంచి వసూలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది.'కార్యనిర్వాహక అధికారి ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించలేరు. ఆ అధికారి న్యాయమూర్తిగా మారి, నిందితుల ఆస్తులను కూల్చివేయాలని నిర్ణయం తీసుకోలేరు. ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిసి ఉంటాయి. దానిలో వారి భవిష్యత్తు, భద్రత ఇమిడి ఉంటుంది. ఆ ఇంట్లో ఒక్కరే నిందితుడు అయినప్పుడు.. అందులో నివసించే మిగతా వ్యక్తులకు ఆశ్రయం లేకుండా ఎలా చేస్తారు..?అలాగే అక్రమకట్టడాల తొలగింపు కోసం ఇంటి యజమానికి 15 రోజుల గడువు ఇవ్వాలి. అంతేగాకుండా మూడు నెలల్లో మున్సిపల్ అధికారులు ఒక డిజిటల్ పోర్టల్‌ను సిద్ధం చేయాలి. ఇప్పటివరకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు, అక్రమ నిర్మాణాలపై తుది ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు అందులో పొందుపరచాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపు నిచ్చింది. కాగా ఈ విషయంపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్యల ద్వారా పౌరుల గొంతు నొక్కడం సరైనది కాదని.. చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని.. వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు ఉండదని ఆయన పేర్కొన్నారు. దీనికి అనుమతిచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా కొద్దికాలంగా 'బుల్డోజర్' చర్యలు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇది రాజకీయాల్లో కీలక అంశమైంది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు రాష్ట్రాలు ఈ అస్త్రాన్ని ప్రయోగి స్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు నిందితుల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడాన్ని ఇప్పటికే పలు మార్లు సుప్రీం కోర్టు తప్పుబట్టింది. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడం సరికాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేననింది.

# ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

(మొదటి తరువాయి)

పెరుగుతుందని అన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. దర్భంగా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ప్రధాని మోదీ ఎయిమ్స్ దర్భంగాను ప్రారంభించారు. 1260 కోట్ల రూపాయలతో భాగల్‌పూర్ ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశారు. ఆరోగ్య రంగంలో ప్రధానంగా ఐదు అంశాలపై మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిరుపేదలకు మంచి ఆరోగ్య సౌకర్యాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ప్రధాన మంత్రి అన్నారు. దర్భంగా ఎయిమ్స్ బీహార్ ఆరోగ్య రంగంలో భారీ మార్పు తీసుకువస్తుందని ఆయన అన్నారు.దేశప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం, వారి జీవితాలను సులభతరం చేయడం మా ప్రధాన కర్తవ్యమని ప్రధాని మోదీ అన్నారు. దర్భంగా ఎయిమ్స్ నిర్మాణంతో మిథిలా, కోసి, తిర్హుట్ ప్రాంతాలతో పాటు, పశ్చిమ బెంగాల్, అనేక పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు ఉంటాయి. పొరుగు దేశం నేపాల్ నుండి వచ్చే రోగులు కూడా ఈ ఆసుపత్రిలో చికిత్స పొందగలరు.దేశంలో ఆరోగ్యానికి సంబంధించి మా ప్రభుత్వం సమగ్ర దృక్పథంతో పనిచేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. మా మొదటి దృష్టి వ్యాధి నివారణపై ఉంది. వ్యాధిని సక్రమంగా నిర్ధారించడంపై రెండో దృష్టి, ప్రజలకు ఉచితంగా, చౌకగా వైద్యం అందించడం, వారికి తక్కువ ధరకే మందులు అందజేయడం, వైద్యుల కొరతను అధిగమించడం, చిన్న పట్టణాల్లోనూ అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించడం నాల్గవ దృష్టి. దేశంలో ఐదవ దృష్టి ఆరోగ్య సేవల్లో సాంకేతికతను విస్తరించడం ముఖ్యమని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం దేశంలోని పేదల జీవితాల్లో పెనుమార్పు తెస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ పథకం కింద దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది చికిత్స పొందారు. ఆయుష్మాన్ భారత్ పథకం లేకుంటే వీరిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో చేరి ఉండేవారు కాదు. ఆయుష్మాన్ యోజన ద్వారా కోట్ల కుటుంబాలు దాదాపు రూ.1.25 లక్షల కోట్లు ఆదా చేశాయని అన్నారు. బిహార్ లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. బిహార్‌లో నీతీశ్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు కేవలం తప్పుడు వాగ్దానాలు మాత్రమే చేశాయని.. కానీ రాష్ట్రంలో నీతీశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితి మెరుగుపడిందని పేర్కొన్నారు. ముందు ముందు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్‌ది తుగ్లక్ పాలన


(మొదటి తరువాయి)

కిడ్నాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సీఎం సొంత అల్లుడు సత్యనారాయణరెడ్డికి చెందిన ఫార్మా కంపెనీ కోసమే ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సీఎం అల్లుడు సత్యనారాయణరెడ్డి, అన్న శరత్‌ల ఫార్మా కంపెనీలను విస్తరించటం కోసం ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. తన ఏడు ఎకరాల భూమి పోతుందనే కలెక్టర్‌ను సురేష్ అడిగాడని.. సురేష్ అనే వ్యక్తి.. బరాబర్ బీఆర్ఎస్ నాయకుడే అని స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ .. వాడో పిచ్చోడు.. ఫార్ములా వన్ ఈ రేసు గురించి ఆయనకేం తెలుసు. నిఘా వ్యవస్థ వైఫల్యం వలనే లగచర్ల ఘటన.. కలెక్టర్ గన్ మెన్లు ఎక్కడ. ప్రభుత్వ కుట్రకు పోలీస్ ఉన్నతాధికారుల బలికావద్దు. కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సురేష్ పద్ధతిగా.. మర్యాదగా చెప్తే తప్పా. సొంత పార్టీ కార్యకర్తలతో మా నేతలు మాట్లాడితే తప్పా. సురేష్ మమల్ని కలవటం తప్పు అయితే.. రాహుల్ గాంధీ రోజూ తిట్టే అదానీని రేవంత్ కలవటం కూడా తప్పే. హైకోర్టులో పిటిషన్లు వేసి ప్రభుత్వం జడ్జిలను కూడా తప్పుదోవ పట్టిస్తుంది. ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు.. ఇందిరా గాంధీ ఎమర్జన్సీ పాలన. రేవంత్ పిచ్చి నిర్ణయాల వలనే కొడంగల్ రగులుతోంది. కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్.. మహారాష్ట్రకు మూటలు మోస్తున్నాడు. రైతులు అక్రమ అరెస్టులు జరుగుతుంటే సీఎం ఎక్కడ. షోలాపూర్ చౌరాస్తాలో నిలబడినా.. రేవంత్‌ను ఎవరూ గుర్తుపట్టరు" అంటూ వ్యాఖ్యలు చేశారు. కనీసం సతీమణికి కూడా సమాచారం ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. తీవ్రవాదుల మాదిరి రైతులను పొలాల వెంబడి తరుముతున్నారన్నారు. ఫార్మా విలేజ్ వలన వచ్చే లాభమేంటో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర పెద్దలను తాను కలవటం తప్పు అయితే.. సీఎం గవర్నర్‌ను కలవటం కూడా తప్పే అని అన్నారు. కొడంగల్ రైతులు ఆరేడు నెలలుగా రగులుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా.. పట్టించుకోలేదని మండిపడ్డారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి అనలేదా అని ప్రశ్నించారు అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు అని చెప్పి.. మళ్ళీ యూటర్న్ ఎందుకు తీసుకున్నారని నిలదీశారు. హైదరాబాద్ భవిష్యత్తు కోసమే ఫార్మా సిటీ నిర్ణయం తీసుకున్నామని మాజీ మంత్రి చెప్పారు.

# కుంచించుకుపోయిన బతుకమ్మకుంట

(మొదటి తరువాయి)

మాట్లాడారు. నిర్మాణ వ్యర్థాలు పోసి ఆక్రమించడంతో 16 ఎకరాలు ఉన్న బతుకమ్మ కుంట 5.15 ఎకరాలకు కుచించుకుపోయిందని, స్థానికుల విజ్ఞప్తితో చెరువు పునరుద్ధరణ పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. నివాసాలు, నిర్మాణాల జోలికి హైడ్రా వెళ్లదంటూ స్థానికులకు రంగనాథ్ భరోసానిచ్చారు. హైడ్రా కమిషనర్ రాకతో బతుకమ్మ కుంట పరిసరాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు భద్రత మధ్య రంగనాథ్ బతుకమ్మ కుంటను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.



'బతుకమ్మ కుంటలో కూల్చివేతలు ఉండవు. కుంటను పునరుద్ధరిస్తాం. కూల్చివేతల చేపడతామనే అపోహ స్థానికుల్లో ఉంది. దాన్ని తొలగించేందుకే బతుకమ్మకుంటకు వచ్చాను. ప్రస్తుతమున్న ఐదు ఎకరాల విస్తీర్ణంలోనే పునరుద్ధరణ చేస్తాం. చెరువులోకి వరద నీరు వచ్చే మార్గాలపై అధికారులతో చర్చిస్తాం. హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారం ఉంది. ఆక్రమణదారులకు హైడ్రా నోటీసులు వెళ్తూనే ఉంటాయని రంగనాథ్ తెలిపారు.

## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

(మొదటి తరువాయి)

కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆమె ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు అన్ని వేదికల వద్ద తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ÷ర్ టెండర్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఓంజఆ శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ ను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీ అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మణిపూర్‌లో చల్లారని హింస

(మొదటి తరువాయి)

పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని, భద్రతా అధికారులు తెలిపారు. మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాలో భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 11 మంది సాయుధ గ్రూపు సభ్యులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన తర్వాత, ఇంఫాల్‌లోయలో పలు ప్రాంతాల్లో హింసాకాండ చెలరేగిందని, ఇరు వర్గాలకు చెందిన సాయుధ సమూహాలు ఎదురు కాల్పులకు పాల్పడ్డాయని పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్రం ఇంఫాల్ పశ్చిమ, ఇంఫాల్ తూర్పు జిల్లాల్లో వివిధ గ్రామాల నుండి హింసాత్మక ఘర్షణలు నమోదయ్యాయని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిషేధాజ్ఞలు విధించినట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. అదే సమయంలో తప్పిపోయిన వ్యక్తుల జాడ కోసం ఆపరేషన్ ప్రారంభించినట్లు పేర్కొంది. ఎన్‌కౌంటర్‌లో మరణించినవారంతా కుకీ తెగకు చెందినవారని స్థానిక మీడియా వెల్లడించింది. కుకీల హత్యకు నిరసనగా కొండిపాంతాల్లోని ఆ తెగ మెజారిటీగా ఉండే ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 5.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు బంద్‌కు పిలుపునిచ్చింది.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారులపాలు

(మొదటి తరువాయి)

అన్నారు. హైదరాబాద్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గతేడాది నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగితే ఈ సంవత్సరం కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు రావడం వల్ల ఐదున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. సాగు పెరిగిన కారణంగా నల్గొండ జిల్లాలో ఏడున్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం అంచనా వేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేసే పరిస్థితి నల్గొండ జిల్లాలో లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేక, గన్నీ బస్తాలు అందించలేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు రూ .1800లకు క్వింటాల్ చొప్పున దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేను అడుగుతున్నాను ఎన్నికల ముందు బాండ్ పేపర్ రాసి రైతులకు 500 బోనస్, 15000 రైతుబంధు ఇస్తానని చెప్పి మాట తప్పవా లేదా? రైతుల వడ్ల లోడ్ ఎత్తమంటే మహారాష్ట్రకు నోట్లో కట్టల లోడ్ ఎత్తుతున్నాడు ముఖ్యమంత్రి. నల్గొండ జిల్లాలో 9,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, రూ. 200 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంటే అందులో రూ. 50 కోట్లు మాత్రమే చెల్లించారు. రైతులకు సకాలంలో డబ్బులు అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని హరీశ్‌రావు తెలిపారు. వడ్లకు మద్దతుధర వస్తలేదని రైతులు మిర్యాలగూడలో రాస్తారోకో చేసిన పరిస్థితి. కొన్న వడ్లకు కూడా విపరీతంగా తరుగు పెట్టి రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. నిన్న జగిత్యాల జిల్లా పర్యటనలో అక్కడి రైతులని అడిగితే ఒక కిలో సన్నవడ్లు కూడా కొనలేదని చెప్పారు. ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో కూడా ఒక కిలో సన్న వడ్లను కొనలేదు. సన్న వడ్లను కొనే వ్యవస్థ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

(మొదటి తరువాయి)

తాజాగా డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, పొంగులేటిలు ఘాటుగా స్పందించారు. వేర్వేరుగా మాట్లాడుతూ బిఆర్ఎస్ కుట్రలను ఛేదిస్తామని అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి చేయించింది బీఆర్ఎస్సేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. దాడులతో రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. కలెక్టర్‌పై దాడిని బీఆర్ఎస్ ఎందుకు ఖండించలేదని, పదేండ్లుగా సీఎంగా పనిచేసిన కేసీఆర్ దీనిపై మాట్లాడరేంటని భట్టి నిలదీశారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదని చెప్పారు. దాడి చేస్తే ఊరుకుంటామని అనుకుంటే మూర్ఖత్వమే అని అన్నారు. ఎవ్వరున్నా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించడం లేదని, అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి దాడి చేయించారని డిప్యూటీ సీఎం భట్టి ఆరోపించారు. భూమి కోల్పోతున్న రైతుల బాధ తమకు తెలుసని, భూమి కోల్పోయే వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తున్నామని భట్టి చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధితోనే రూరల్ ఏరియా అభివృద్ధి చెందుతుందని వివరించారు.

# రైతులు ప్రభుత్వానికి ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలి

**కేసముద్రం,నవంబర్ 13, (తరంగాలు):**
కేసముద్రం రైతువేదిక యందు మండల వ్యవసాధికారి కేసముద్రం మరియు,తాసిల్దార్ కేసముద్రం అధ్యక్షతన వానాకాలం 2024,కొనుగోలు మీద పిఎసిఎస్ కేసముద్రం సెంటర్ ఇన్చార్జిలకు,ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన,ప్రాథమిక వ్యవసాయ సంఘం దన్నసరి చైర్మన్ & మార్క్ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు మరియు ప్రాథమిక వ్యవసాయ సంఘం కేసముద్రం ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,వరికి మద్దతు ధర తో పాటు,క్వింటాలకు 500 బోనస్ రైతులు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా పి ఎస్ ఎస్ సి ఓ లు మరియు సెంటర్ ఇన్చార్జిలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ,వర్షాకాలం సీజన్ కాబట్టి,ధాన్యం కొనుగోలు సెంటర్లలో,రైతులకు,ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్యాడి క్లీనర్లు,మాయిచ్చర్ మిషన్లు,గన్ని బ్యాగులు టార్పాలిన్ సీట్లు అందుబాటులో ఉంచాలని వారు కోరారు.ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రత్యేక కౌంటర్ మరియు దొడ్డు



ధాన్యానికి సపరేట్ ప్రత్యేక ఏర్పాటు చేసుకోవాలని సూచించిందని, వరి సన్నధాన్యానికి కనీసం మద్దతు ధర రూపాయలు 2,320 తోపాటు రూపాయలు 500 బోనస్ ఇస్తుందని వారు తెలిపారు.వరి దొడ్డు ధాన్యానికి మద్దతు ధర 2,300 నిర్ణయించిందని వారు తెలిపారు. కేసముదం తాసిల్దార్ మరియు మండల వ్యవసాధికారి కేసముద్రం మాట్లాడుతూ ప్రతి సెంటర్ ఇన్చార్జి,ప్రతిరోజు ఎరావెల్ రిజిస్టర్,మాయిచ్చర్ పర్సంటేజీ చెక్ చేయాలని,కనీసం నాణ్యత ప్రమాణాలు వచ్చిన తర్వాత మాత్రమే,మైచర్ 17% లోపు వచ్చినటువంటి రైతుల ధాన్యాన్ని, కొనుగోలు సెంటర్కు తీసుకొచ్చే విధంగా,రైతులకు, తెలియజేయాలని వారు కోరారు. అదేవిధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి సెంటర్కు విసిట్ చేసి, కనీస నాణ్యత ప్రమాణం వచ్చిన ధాన్యాన్ని, టోకెన్లు జారీ చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, కనీస మద్దతు ధర తోపాటు సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ వచ్చే విధంగా వచ్చే విధంగా తోడ్పడాలని వారు కోరారు. అదేవిధంగా సెంటర్ ఇన్చార్జీలు పాటించవలసిన నియమ నిబంధనల మీద, పి ఎస్ ఎస్ సి ఓ గోపాల మల్లారెడ్డి మరియు వెంకటాచలం లు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా సన్నధాన్యాన్ని మరియు దొడ్డు ధాన్యాన్ని, గుర్తించే పరికరం మీద, మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. తాసిల్దార్ కేసముద్రం ఎర్రయ్య మాట్లాడుతూ కాంటాలు అయినా తరువాత,ధాన్యాన్ని తొందరగా మిల్లులకు పంపించే విధంగా, సొసైటీ సీఈఓ ను ప్రతిరోజు,చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సొసైటీల సీఈవోలు,ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు,సెంటర్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

## కాల్వపల్లి గ్రామంలో మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని కాల్వపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ కార్యకర్త పల్సం సత్తయ్య భార్య పల్సం రాములమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆమె మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ సహకారంతో వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్సం శ్రీరాములు గౌడ్ , రైతు సమన్వయ సమితి సభ్యులు జిల్లాల బుచ్చిరెడ్డి, నాయకులు సప్పిడి మధుసుధన్ రెడ్డి , పల్సం లక్ష్మయ్య , భీమగాని రాములు , భీమగాని అయిలయ్య, పంజాల బాలరాజు , పల్సం శంకరయ్య , పల్సం కిష్టయ్య , పల్సం సుదర్శన్ , పల్సం పురుషోత్తమ్ , పల్సం సంజీవ , పల్సం లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శివరాత్రి దానయ్యని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిగుట్ట మండలం రాళ్ల జనగాం గ్రామానికి చెందిన ఆలేరు నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాత్రి దానయ్య అనారోగ్యంతో సోమాజిగూడా యశోదా ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దానయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకోని ధైర్యంగా ఉండాలని తెలిపారు.

## పలువురి వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో పలువురి వివాహ వేడుకల్లో బుధవారం రోజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

## రాష్ట్రస్థాయి ఖో - ఖో పోటీలకు బానోత్ శివకుమార్ ఎంపిక.



కేసముద్రం,నవంబర్ 13, (తరంగాలు):
ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఖో- ఖో పోటీలు ఈ నెల 6న వరంగల్ లో జరగగా ఈ క్రీడలో జడ్పీహెచ్ఎస్ కేసముద్రం విలేజ్ విద్యార్థి బానోత్ శివకుమార్ ఎంపిక కావడం జరిగింది. ఈనెల 15,16,17 తేదీల్లో తాండూరులో రాష్ట్రస్థాయి పోటీలకు వరంగల్ జిల్లా నుండి శివకుమార్ పాల్గొన నున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రామనర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యా, ఉపాధి అవకాశాల్లో స్పోర్ట్స్ కోట ఉంటుందని తెలిపారు. శివకుమార్ ఎంపిక కావడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కస్తూరి పద్మను,ఎంపికైన శివకుమార్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సభ్యులు అభినందించారు.

## బాధితుడికి గంట సంజీవరెడ్డి పరామర్శ



**కేసముద్రం,నవంబర్ 13, (తరంగాలు):**
కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన కొండ్రెడ్డి వీరారెడ్డి ప్రమాదవశాతు గాయపడగా కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పరామర్శించారు. ఆలాగే ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిహెచ్ వసంత రావు,విలేజ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పొలేపల్లి వెంకట్ రెడ్డి,చెడుపేల్లి ఎలేందర్ తదితరులు ఉన్నారు.

## డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాజ్పూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

**-పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామ ప్రజలు**

**-ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు**






**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో సామాజికవేత్త గ్రామ అభివృద్ధి ప్రధాత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో డాక్టర్ సుమంత్ కంటి దవాఖానా భువనగిరి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం మరియు ఉచిత అద్దాల పంపిణి కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అవసరమైన వారందరికీ ఉచితంగా కంటి అద్దాలను డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యలు విముక్తి కొరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న గ్రామ ప్రజలందరికీ ధన్యవాదములు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు మరియు ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్ గ్రామ మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో పర్యటించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బుధవారం రోజు ఆలేరు పట్టణంలో పర్యటించి పలువురు కుటుంబాలను పరామర్శించారు. ఆలేరు పట్టణంలో డాక్టర్ ప్రభాకర్ గారు ఇండియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా నియామకం కావడంతో వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. పట్టణంనికి చెందిన పిఈటీ ఉపాధ్యాయుడు పులా నాగయ్య నూతన గృహ ప్రవేశం సందర్భంగా నాగయ్యని కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పాము అనిత మామయ్య మృతిచెందడంతో పరామర్శించారు. ఎంఎస్ విజయ్ కుమార్ అల్లుడు మరణించడంతో విజయ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆలేరు పట్టణానికి చెందిన రాపోలు ప్రకాష్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాగా అతడి దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేశారు.

## కోయిల గురుస్వామి ఇంటికి మహాలక్ష్మి వచ్చేసింది?



**కేసముద్రం,నవంబర్ 13, (తరంగాలు):**
కోయిల గురుస్వామిగా మండలంలో సుపరిచితుడు అయినటువంటి లక్కాకుల సత్యనారాయణ స్వామి వినోద లకు ముగ్గురు మగసంతానమే కావడంతో ఆడపిల్ల కావాలని ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న తరుణంలో తమ ఇంటిలో ఆడపిల్ల కావాలన్న ఆనందం తన రెండవ కుమారుడైన అజయ్ నెహ్రూ నిమిషా దంపతులకు మహాలక్ష్మి లాంటి పాప అన్వీక జన్మించింది దీంతో తాత సత్యనారాయణ కు అంతులేని ఆనందంతో అయ్యప్ప స్వాముల ఆశీర్వాదంతో ఘనస్వాగతముగా పూల వర్షంతో ఇంటిలోకి తీసుకొచ్చారు ఆడపిల్ల బరువు అనుకున్న ఈ రోజుల్లో మహాలక్ష్మి గా భావించి ఘనంగా స్వాగతం పలికి తీసుకురావడం విశేషం ఇప్పటికీ భారత దేశంలో స్త్రీలకు గౌరవం ఉందనడానికి నిదర్శనం ఈ కార్యక్రమంలో స్వాములు వేణుస్వామి రాజు స్వామి రమేష్ స్వామి రవీందర్ స్వామి బంధుమిత్రులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు ఓట్లపై అవగాహన కలిగి ఉండాలి...





-ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్...





**నల్లబెల్లి,నవంబర్ 13(తరంగాలు):** ప్రతి ఒక్కరు ఓట్లపై అవగాహన కలిగి ఉండాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు.బుధవారం నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహణ తీరుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓటర్లుగా,మరికొందరు పోలీస్ గార్డులుగా, పిఓ,ఏపిఓ,ఓపిఓ లుగా విద్యార్థులందరూ తమ తమ బాధ్యతలు నిర్వహించడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా వరంగల్ డిటిడిఓ ఆదేశాల మేరకు మాక్ పార్లమెంట్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.విద్యార్థి దశ నుంచే ఎన్నికల నిర్వహణపై పోలింగ్ పై అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శాంత కుమారి, జుమ్మేలాల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మహేష్ కి డాక్టరేట్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్)గా పని చేస్తున్న బోనాల మహేశ్ పేద కుటుంబంలో పుట్టి విద్యా,వినయాలు ప్రభుత్వ పాఠశాలలో నేర్చి సోషల్ వేల్ఫేర్ భువనగిరిలో ఇంటర్మీడియట్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించే పీజీ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించి మాస్టర్ ఆఫ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసి,యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ యు జి సి వారు నిర్వహించే జాతీయ స్థాయి నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ ఉత్తీర్ణత సాధించి ఉస్మానియా యూనివర్సిటీ వ్యాయామ విద్య విభాగంలో పీహెచ్డీ అడ్మిషన్ పొంది సీనియర్ ప్రొఫెసర్ బీ సునీల్ కుమార్ పర్యవేక్షణలో ఎఫెక్ట్ ఆఫ్ రెసిస్టన్స్ ట్రైనింగ్ ఫర్ ది డెవలప్మెంట్ ఆఫ్ మోటర్ ఫిట్నెస్ అండ్ ఫీషియోలాజికల్ వేరియబుల్ అమొంగ్ కబడ్డీ ప్లేయర్స్ ఆఫ్ ఉస్మానియా యూనివర్సిటీ అను అంశంను ఎంచుకొని,అధ్యయన పత్రాలు యూనివర్సిటీ కి సమర్పించడం జరిగింది.దానిని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు విద్యావిభాగంలో అత్యున్నతమైన పట్టా అయిన డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పీహెచ్డీ ని ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మహేశ్ మాట్లాడుతూ నా ఈ పరిశోధన పూర్తి చేయడంలో సహకరించిన ప్రొఫెసర్ ఎల్ బి లక్ష్మీ కాంత్ రాథోడ్ మాజీ వీసి పాలమూరు యూనివర్సిటీ , ప్రొఫెసర్ రాజేష్ కుమార్ డీన్ ఫాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ దీప్లా యు టి ఐ సెక్రెటరీ,మాధవి జిహెచ్ఎం జెడ్ పి హెచ్ ఎస్ పులిగిల్ల,రీసెర్చ్ స్కాలర్స్కు, ప్రొఫెసర్లకు, తల్లిదండ్రులకు,మిత్రులకు మరియు పులిగిల్ల పాఠశాల స్టాఫ్ కి కృతజ్ఞతలు తెలిపారు.


# గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

-తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి

-అన్ని స్థాయిల అధికారులకు పరీక్షల నిర్వహణ పై శిక్షణ

-గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : నవంబర్ 17,18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని,పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి తెలిపారు.బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని,ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు.త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు.చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు.పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్,పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు,వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు.పరీక్షా విధుల సిబ్బంది,అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్,రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్ ,శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి,చిన్న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో 27984 మంది గ్రూప్-3 పరీక్షలు వ్రాయనున్నారని,87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు,పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు అదనపు కలెక్టర్ అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపిడిఓ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట, టీ రేపాక గ్రామాల్లో బుధవారం రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపిడిఓ రాములు నాయక్, ఇంచార్జ్ ఎంపీఓ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లకూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


# ట్రస్మా ఆధ్వర్యంలో బండిరాజుల శంకర్ కు ఘన సన్మానం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ హైదరాబాద్ ఇటీవల మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024 ను, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కవి,రచయిత విద్యావేత్త శ్రీ రామకృష్ణ విద్యాలయ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ బండి రాజుల శంకర్ అందుకోవడం సంతోషకరమణి అన్నారు. బుధవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా జిల్లా అధ్యక్షులు పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు జలంధర్ రెడ్డి మాట్లాడుతూ కవి రచయిత విద్యావేత్త బండి రాజుల శంకర్ కు అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు. ఇలాంటి మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, రంగారావు, ప్రభాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

-బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 13(తరంగాలు):** హన్మకొండలో జరిగిన నర్సంపేట వాస్తవ్యులు,ప్రముఖ వ్యాపార వేత్త దొడ్డ రవీందర్-రాధిక దంపతుల కూతురు సాయిసుప్రీత-కర్షక్ వివాహా వేడుకలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు సైప సురేష్, దొడ్డ వేణు,దొడ్డ మనోహర్,పబ్బ శివ, వజీనపల్లి విజయ్, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ,యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను,కొంకిస విఘ్నేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్ బో రెస్టారెంట్ ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం బై పాస్ రోడ్డులో రెయిన్ బో రెస్టారెంట్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హొటల్ యజమానులు శుభాకాంక్షలు తెలిపి మంచి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## అడగగానే వాటర్ ఫీల్టర్ అందచేసిన యెల్లంలా సంజీవరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన మాటూర్ గ్రామస్తులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ గ్రామంలోని వాటర్ ఫిల్టర్ పని చేయడం లేదు అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేరు నియోజకవర్గ నాయకులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. తక్షణమే సంజీవరెడ్డి స్పందించి వాటర్ ఫిల్టర్ కి సంభందించిన కొత్త సామగ్రిని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఫిల్టర్ సామగ్రి అడుగగానే హామీ ఇచ్చినందుకు మాటూర్ గ్రామస్తులు యెల్లంల సంజీవరెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతుల లక్ష్మారెడ్డి,జెన్న సిద్ధులు,బంద్రు సిద్ధులు, గంగరాజు అశోక్, భైరపాక పరుశురాములు,అనంతుల పద్మ,బొడ్డు సిద్దిలక్ష్మి,నిర్మల, భైరపాక సతీష్, ఎరుకలి విఘ్నేష్, భైరపాక ఉప్పలయ్య, బొడ్డు సిద్ధులు, జంపాల శ్రీను, భైరపాక సిద్ధులు, బంద్రు కుమార్,పప్పుల రమేష్ ,జెన్నె సిద్ధులు, జెన్నె రాజు ముత్యపు వెంకటేష్ వాకిటి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 13(తరంగాలు)** నిడమనూరు గ్రామ వాస్తవ్యులు గోనే ఉపేందర్ కూతురి వివాహం బుధవారం నిడమనూరు గ్రామంలో గల బాలాజీ ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా బంధుమిత్రుల నడుము జరిగింది. ఇట్టి వివాహ వేడుకకు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే మరియు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లమోతు భాస్కర్ రావు హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు.వారి వెంట డిసిసిబి మాజీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య మరియు గోనే ఉపేందర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**-ఖమ్మం పోలీస్ కమిషనర్**



**తెలంగాణ/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తల్లాడ మండల పరిధిలోని స్టాప్లెరిచ్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ మిల్లులో ఏర్పాటు చేసినకాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.పత్తి కొనుగోలు,పత్తి ట్రాన్స్‌పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా మద్దతు ధర పత్తి కొనుగోలు చేస్తూ..రైతులకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు.తేమ శాతం పేరుతో ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలు ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని సూచించారు.సీసీఐ లో కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు.ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తే స్థానిక పోలీసుల సమాచారం ఇవ్వాలని సూచించారు. మరిన్ని సీసీఐ కేంద్రాలను సందర్శించనున్నట్లు తెలిపారు.

# తలసేమియా నుంచి కోలుకొని పిల్లలు గొప్ప స్థాయికి ఎదగాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-సమాజంలో మన వంతు 10 మందికి సహాయం అందించాలి**
**-తలసేమియా చిన్నారులను కలిసిన జిల్లా కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** పిల్లలు బాగా చదువుకొంటూ,తలసేమియా వ్యాధి నుంచి కోలుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి,సమాజంలో పది మందికి సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్,వైరా రోడ్డులోని రితన్య ఆసుపత్రిలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని,తలసేమియా పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తమ కుటుంబంలో వచ్చిన బాధ ఇతరులకు రావద్దని గొప్ప ఆలోచన,మంచి మనస్సుతో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసిన ఫౌండర్ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ప్రయాణంలో అనేక మందికి సహాయం అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.సమాజంలో జరుగుతున్న మంచి కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేయాలంటే మీడియా సహకారం చాలా అవసరమని అన్నారు.నొప్పిని తట్టుకునే శక్తి ఉన్న వారికే భగవంతుడు ఆ నొప్పి అందిస్తారని,పిల్లలు బాగా చదువుకొని తలసేమియా నుంచి కోలుకొని గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అనిత, డా.డి.నారాయణ మూర్తిలను ఆదర్శంగా తీసుకుంటూ సమాజంలో పది మందికి సహాయపడే విధంగా పిల్లలు ఎదగాలని కలెక్టర్ అన్నారు. పిల్లలు పెద్ద కలలు కనాలని వైద్యులు, కలెక్టర్, శాస్త్రవేత్తలు వంటి గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.పిల్లలు జంక్ ఫుడ్,చాక్లెట్లు వంటివి తినడం తగ్గించాలని,మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు.ప్రతి రోజు కొంత సమయం ఆడుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సదరం క్యాంప్ నుంచి సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఎటువంటి ఇబ్బందులు ఉన్న కలెక్టరేట్ కు వచ్చి తెలియజేయాలని, పరిష్కారానికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. పిల్లలకు గొప్ప భవిష్యత్తు ఉంటుందని, తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ... 2009 లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించామని,ప్రతి నెలా 220 మంది పిల్లలకు అవసరమైన మందులు,ఇతర సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. తలసేమియా వ్యాధి ఎలా వస్తుంది అనే అంశంపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కళాశాలలు,గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా దాదాపు 7 వేల మందికి పైగా విద్యార్థులకు తలసేమియా వ్యాధి పట్ల అవగాహన కల్పించామని అన్నారు.మా కుటుంబంలో ఒక చిన్న పిల్లవాడిని తలసేమియా వ్యాధితో కోల్పోయామని,ఇతరులకు ఆ బాధ కలగవద్దనే ఉద్దేశ్యంతో ఈ సంస్థ ఏర్పాటు చేశామని అన్నారు.మరో స్వచ్ఛంద సంస్థతో సమన్వయం చేసుకుంటూ 12 మంది పిల్లలకు బోన్ మారో ఆపరేషన్లు చేయించామని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ విజయం సాధించడంలో మీడియా మంచి సహకారం అందించిందని అన్నారు. డా.నారాయణ మూర్తి మాట్లాడుతూ...సంకల్ప స్వచ్ఛంద సంస్థకు కలెక్టర్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.తలసేమియా వ్యాధితో బాధపడే చిన్న పిల్లలకు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 5 ప్రకారం సదరం క్యాంపు ద్వారా సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ రావడం లేదని దీనిని పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలు అందిస్తున్న ఫౌండర్ అనిత, పావనిలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా.మాధవరావు,సభ్యులు రవి చందర్, పావని, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన నందిని

**-అండర్-14 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని**



పాఠశాల విద్యార్థిని మంద నందిని (9వ తరగతి)

**వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 13(తరంగాలు):** క్రాంతిజ్యోతి,13నవంబర్:రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని మంద నందిని ఎంపికైంది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి బాలకిషన్,వ్యాయామ ఉపాధ్యాయులు జె రఘువీర్ మాట్లాడుతూ నవంబర్ 12,13 తేదీలలో వరంగల్ లోని ఓ సిటీ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల అండర్-14 వాలీబాల్ ఎంపిక క్రీడా పోటీల్లో వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని పాల్గొని తన క్రీడా ప్రతిభతో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 16 నుంచి 18 వరకు మెదక్ జిల్లా చేగుంటలో జరుగుతాయని తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని మంద నందిని ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల కిషన్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పి సునీత, ఉపాధ్యాయులు కె వేణు కుమార్,బి మాధురి,ఆర్ వెంకటస్వామి,పి నాగరాజు,వి శివకుమార్, జె రఘువీర్,వెంకటేశ్వర్లు, కె ప్రభాకర్,భూక్య హరిలాల్, గ్రామస్తులు పూర్వ విద్యార్థులు, పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు సదానందం, తదితరులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈగ మల్లేశం





**వర్ధన్నపేట,నవంబర్13 (తరంగాలు ):** నూతన వధూవరులను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆశీర్వదించారు. బుధవారం సంగెం మండలంలోని బొల్లికుంట గ్రామం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ అసోసియేషన్ వర్ధన్నపేట మండల మాజీ అధ్యక్షులు కీ.శే. కోమాండ్ల బాబు రెడ్డి కుమార్తె జ్యోతి-వినయ్ రెడ్డి వివాహంకు కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వేడుకలో వర్ధన్నపేట మాజీ సర్పంచ్ అనిమిరెడ్డి మధుసూదన్ రెడ్డి,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు సిలువేరు కుమారస్వామి,కరిమిల్ల సంపత్ రావు, సంతోష్,ప్రశాంత్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## పడిదల నవీన్ కుమార్ ను సన్మానించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి





**నర్సంపేట ఆర్సి,నవంబర్13 (తరంగాలు):** మలేషియాలో యంగ్ ఎక్సలెన్స్ ఎంటర్ ప్రెనర్ గా అవార్డు పొంది తిరిగి స్వదేశానికి చేరుకున్న పడిదెల నవీన్ కుమార్ ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సన్మానించారు. వరంగల్ జిల్లా నర్సంపేటలోని ముత్తోజిపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబంలో జన్మించిన పడిదల నవీన్ కుమార్ ఇటీవలే మలేషియా దేశంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ టూరిజం మలేషియా చే బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు పొంది తిరిగి స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా యువ కెరటం పిహెచ్ఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ఎండి పడిదెల నవీన్ కుమార్ హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పడిదెల నవీన్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, ముత్తోజిపేట గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి రహీం, గ్రామ నాయకులు గంగిడి మోహన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు ధూపాటి కుమారస్వామి,నాయకులు వార్డు సభ్యులు,బాల్య మిత్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి






**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**-కొనుగోలు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులకు,గోదాములకు తరలించాలి**

**-నిర్ణీత సమయంలో ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలి**

**-ప్రశాంతంగా గ్రూప్- 3 పరీక్షలు నిర్వహించాలి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ధాన్యం, పత్తి కొనుగోళ్ళు, సమగ్ర ఇంటింటి సర్వే, నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల, గ్రూప్ -3 పరీక్షలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ లు డా.పి.శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి,సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.... గ్రూప్-1 పరీక్షలు మాదిరిగానే నవంబర్ 17, 18న జరిగే గ్రూప్-3 పరీక్షలను పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నా పత్రాలు,ఓఎంఆర్ షీట్ల తరలింపు,పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులను చెక్ చేసేందుకు అవసరమైన సిబ్బంది ఏర్పాటు, తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు నిర్వహించాలని సిఎస్ తెలిపారు.జిల్లాలో ప్రతిరోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం, ధాన్యం కొనుగోలు, ధాన్యం తరలింపు అంశాలను పరిశీలించాలని సీఎస్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో సన్న వడ్లు కొనుగోలు సమయంలో జాగ్రత్తలు పాటించాలని, దొడ్డు వడ్లు కలవకుండా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలను ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని, వివరాలు నమోదు చేసిన, 48 గంటలు వ్యవధిలో నగదు చెల్లించడం జరుగుతుందని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అధికంగా రద్దీ ఉండకుండా ప్రణాళికాబద్ధంగా ధాన్యం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. రెగ్యులర్ గా ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా ఉన్నత అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. కొనుగోలు ప్రక్రియపై వచ్చే వ్యతిరేక వార్తలకు స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. కలెక్టర్లు పత్తి పంట కొనుగోలుపై సైతం శ్రద్ధ వహించాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని అన్నారు. సర్వే వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు అవసరమైన మేర కంప్యూటర్ సిస్టంలను సిద్ధం చేయాలని అన్నారు. నవంబర్ 16 నుంచి డేటా ఎంట్రీ ప్రారంభించాలని సిఎస్ తెలిపారు. డేటా ఎంట్రీ కోసం గుర్తించిన ఆపరేటర్లు, కంప్యూటర్ సిస్టం మొదలగు ఏర్పాట్ల వివరాల నివేదికలను సమర్పించాలని సిఎస్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రూప్ -3 పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1401 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, 5 లక్షల 36 వేల 395 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని తెలిపారు. పరీక్ష హాల్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పోలీసు బందోబస్తు మధ్య ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎక్కడ ఎటువంటి పొరపాటు రాకుండా చూసుకోవాలని అన్నారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన మేర పోలీస్ సిబ్బందిని చెకింగ్ కోసం అందుబాటులో ఉంచాలని అన్నారు.పరీక్ష నిర్వహించే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని అన్నారు. పరీక్ష వ్రాసే విద్యార్థులకు అవసరమైన త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, పరీక్ష కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని, బెల్ ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎవరు ఫోన్ తీసుకొని రావద్దని అన్నారు. పరీక్షా కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని,జిరాక్స్ షాపులు మూసి వేయాలని సూచించారు. ఉదయం సెషన్ పరీక్ష కేంద్రాల గేటు 9-30 గంటలకు,మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని,దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...ఖమ్మం జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 324 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 1.3 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కొనుగోలుకు ప్రత్యేకంగా సెంటర్లు పెట్టామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు 2567 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, నాణ్యత ప్రమాణాలు పరిశీలించి 918 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి వివరాలను ఓపిఎంఎస్ లో నమోదు చేశామని అన్నారు.కొనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలు ఏర్పాటు చేసి సిబ్బందికి శిక్షణ అందించామని అన్నారు.ధాన్యం రవాణాకు సంబంధించిన కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి కొనుగోలు చేసిన 24 గంటల్లోగా ధాన్యం తరలించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గ్రూప్-3 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికారులు తనిఖీ చేయాలని,అందుబాటులో ఉన్న పరికరాలు,ధాన్యం నాణ్యత, ధాన్యం రవాణా, వంటి వివిధ అంశాలను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు.
ధాన్యం కొనుగోలు అంశంలో ఎటువంటి సమస్య ఫిర్యాదు ఉన్న వెంటనే టోల్ ఫ్రీ నెం. 1077 కు ఫిర్యాదు చేయాలని,ఈ అంశాన్ని రైతులకు వివరించాలని అన్నారు.ఆంధ్ర బార్డర్ తో ఉన్న చెక్ పోస్ట్ లను అప్రమత్తం చేయాలని అన్నారు. జిల్లాలోని పత్తి కొనుగోలు కేంద్రాలను రెవెన్యూ డివిజన్ అధికారులు సందర్శించి మద్దతు ధర రైతులకు లభించేలా చూడాలని అన్నారు.తేమ చూడకుండా పత్తి కొనుగోలు జరుపవద్దని కలెక్టర్ తెలిపారు.అర్బన్ ప్రాంతాలలో సర్వే ప్రక్రియ కొంత నెమ్మదిగా జరుగుతుందని,దీనిపై దృష్టి సారించి కొంత వేగం పెరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ వీడియో సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్,టి.జి.సి.ఎస్.సి. జిల్లా మేనేజర్ జి.శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలిం,ఆర్డీఓలు, జిల్లా అధికారులు,డిఎల్పీఓ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి నివాసానికి వెళ్లిన ఎంపీ వద్దిరాజు

**వరంగల్,నవంబర్13(తరంగాలు):**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుతో కలిసి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు కొండంత అండగా ఉంటామని భరోసానిచ్చారు. హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్కులో బుధవారం ఉదయం వాకింగ్ చేస్తున్న నరేందర్ రెడ్డిని మఫ్టీలో పోలీసులు బలవంతంగా తమ వెంట తీసుకువెళ్లిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఫిలిం నగర్ రోడ్డు నంబర్ 7లో ఉన్న నరేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన తల్లి రుక్కమ్మ,సతీమణి శృతి,కుటుంబ సభ్యులను కలిశారు.నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కేటీఆర్ మాట్లాడుతూ పోలీసులు





నరేందర్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి బలవంతంగా తీసుకెళ్లిన దృష్ట్యా భయపడొద్దని, ఆందోళన చెందవద్దని పార్టీ కొండంత అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.అటు తర్వాత నరేందర్ రెడ్డి నివాసం వద్ద గుమిగూడిన మీడియా ప్రతినిధులతో కేటీఆర్ మాట్లాడారు.ఈ సందర్భంగా కేటీఆర్ వెంట ఎంపీ రవిచంద్ర,మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, మహమూద్ అలీ, జగదీష్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,తదితరులు ఉన్నారు.

# తుమ్మల యుగంధర్ చైనా పర్యటన






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ చైనా పర్యటనలో చైనా పర్యటన బాగంగా "చెంజాన్ సిటీ"లో ప్రపంచలో అత్యుత్తమ బ్యాటరీ ఉత్పత్తి కంపెనీల్లో ఒకటైన "పవర్ యాంప్" డ్రోన్ టెక్నాలజీ సంస్థను సందర్శించి వ్యవసాయ రంగంలో "డ్రోన్" ఉపయోగాల గురించి కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో సాంకేతికతను పెంపొందించడంలో బాగంగా "డ్రోన్" టెక్నాలజీని రైతులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నట్లు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మహారాష్ట్ర నార్త్ నాందేడ్ ఎన్నికల పరిశీలకుడిగా సోదా రామకృష్ణ

**-ఉత్తర్వులు జారీ చేసిన ఏఐసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేష్ లిలోతియ**


**-హర్షం వ్యక్తం చేస్తున్న పరకాల పట్టణ ప్రజలు**



**పరకాల,నవంబర్13(తరంగాలు):**
మహారాష్ట్ర లో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోదా రామకృష్ణ ను నార్త్ నాందేడ్ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడిగా ఏఐసీసీ ఎస్సీ విభాగం నియమించింది.ఈ మేరకు ఏఐసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేష్ లిలోతియ అందుకు సంబందించిన నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మహారాష్ట్ర లో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేసే విధంగా పార్టీ తనను నియమించిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా తను పని చేసేందుకు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తానని అన్నారు. నియోజకవర్గంలోని ఎస్సీ లను కలిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎస్సీలకు జరిగే న్యాయం,ఇతర సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించి వారిని చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు దోహదపడుతానని స్పష్టం చేశారు. అయితే పరకాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత భర్త సోదా రామకృష్ణ మహారాష్ట్ర నార్త్ నాందేడ్ ఎన్నికల పరిశీలకుడిగా సోదా రామకృష్ణ నియామకం అవడం పట్ల పరకాల పట్టణ ప్రజలు, మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

# రైతు సమస్యలపై బీజేపి మాట్లాడడం సిగ్గు చేటు

**-యూత్ కాంగ్రేస్ నాయకుడు కుల్ల యాకాంతం**




**వర్ధన్నపేట,నవంబర్13(తరంగాలు):**
నల్ల చట్టాలు తెచ్చి రైతుల భవిష్యత్తును నాశనం చేయాలని చూసిన బీజేపి నాయకులు రైతులు సంక్షేమం,రైతుల సమస్యలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని యూత్ కాంగ్రేస్ మండల నాయకులు కూళ్ల యాకాంతం అన్నారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాకాంతం మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో కీలక పాత్ర పోషించిన రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.దేశంలోనే ఎక్కడా కననీవిని ఎరుగని రీతిలో రైతులకు ఇచ్చిన ఏక కాలలో రెండు లక్షల రుణమాఫీని చేసి రైతుల మన్ననలు పొందిన ప్రభుత్వం కాంగ్రేస్ మాత్రమేనని గుర్తు చేశారు. అంతేకాకుండా రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడానికి సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరుగుతున్నాయని అన్నారు.ప్రభుత్వంలోకి వచ్చాక అన్నదాతకు ఇస్తామని చెప్పిన మద్ధతు ధర రూ.500 లను సైతం ఇస్తున్న విషయాలు ప్రతిపక్షాలు మరిచిపోయి మాట్లాడడం సిగ్గు చేటన్నారు.పనికిరాని సత్యదూరమైన అరోపణలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేయడమే కాకుండా వాస్తవాలను పరిశీలించి మాట్లాడితే ప్రజలు హర్షిస్తారని యాకాంతం సూచించారు. బీజీపీ,బీఆర్ఎస్ నాయకులకు ధ్యాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కడ లేవని చెబుతున్నారో కేవలం విమర్శలకు పరిమితం చేయకుండా గ్రామాల్లో తిరిగి చూపించాలని సవాల్ చేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# మైండ్ బ్లాక్ అయి తిరుగుతున్న బిఆర్ఎస్ రాబందులు





-వర్ధన్నపేటలో అనకొండను,పాలకుర్తిలో ఊసరవెల్లిని తరిమినం
-రైతు సంక్షేమం,మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి
-కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక నమ్మకం
-పూరి గుడిసెలో వుండే కార్యకర్తకు చైర్మన్ అవకాశం
-బాధ్యతలు చేపట్టిన వర్ధన్నపేట మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం
-భారీ ర్యాలీతో తరలిన కాంగ్రెస్ కార్యకర్తలు
-హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరగారి ప్రీతమ్





**వర్ధన్నపేట,నవంబర్13(తరంగాలు ):** వర్ధన్నపేట మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఇల్లంద గ్రామంలోని మార్కెట్ ప్రధాన కార్యాలయ ఆవరణంలో భారీ హంగు ఆర్భాటలతో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరగారి ప్రీతమ్,తెలంగాణ రాష్ట్ర అపెక్స్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు,కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ లకు భారీ స్వాగతం పలికిన కాంగ్రెస్ కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అతిధుల సమక్షంలో నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు.

*-మైండ్ బ్లాక్ అయి తిరుగుతున్న బిఆర్ఎస్ రాబందులు*
*-రైతు సంక్షేమం,మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి*
*-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు*

పాలకుర్తిలో ప్రజలు తరిమితే మైండ్ బ్లాక్ అయి వర్ధన్నపేట నియోజకవర్గంలో రాబందులా తిరుగుతున్నాడని మాజీ మంత్రి దయాకర్ రావును ఉద్దేశించి అన్నారు.బిఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజా ప్రభుత్వం పై అబద్ధపు ప్రచారాలు చేసినా ప్రజలు వారిని విశ్వసించే స్థితిలో లేరని అన్నారు.పార్టీ కోసం అహర్నిశలు కష్ట పడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తప్పకుండ సముచిత స్థానం దక్కుతుందన్నారు.కార్యకర్తలకు తగిన గౌరవం గుర్తింపు ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.అందుకు ఉదాహరణ నిరుపేద కుటుంబానికి చెందిన నరుకుడు వెంకటయ్యకు నేడు దక్కిన ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవేనని తెలిపారు.నూతన పాలకవర్గం రైతు సంక్షేమం,మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతును రాజు చేయడమే లక్ష్యంగా దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతులకు ఏక కాలంలో రెండు లక్షల పంట రుణాలను మాఫీ చేసి రైతు పక్షపాతి ప్రభుత్వంగా, ఇచ్చిన మాటను నిలుపుకున్న పార్టీగా ప్రజల ఆశీర్వాదం పొందుతుందన్నారు.

-అనకొండను,ఊసరవెల్లిని తరిమినం
-అలసట లేకుండా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజల్లోనే ఉంటున్నాం
-పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు,ఎమ్మెల్యేలు అలసట లేకుండా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజల్లోనే ఉంటున్నామని అన్నారు.ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే వర్ధన్నపేట నియోజకవర్గంలో అనకొండను,పాలకుర్తి నియోజకవర్గంలో ఊసరవెల్లిని తరిమినమని సంచలన వ్యాఖ్యలు చేశారు.గత ప్రభుత్వంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా సర్పంచులకు ఎలాంటి ప్రొసీడింగ్స్ ఇవ్వకుండానే పనులు చేసుకోమని చెప్పి అప్పటి సర్పంచులను అప్పుల పాలు చేసి నేడు వారికి అండగా మేము ఉన్నామని చెప్పుకొనే దిగజారుడు రాజకీయాలకు బిఆర్ఎస్ నాయకులు తెర లేపారని దుయ్యబట్టారు.ఇప్పటికే రైతులకు రుణమాఫీ జరిగిందని, ఇంకా కొంతమంది అర్హులైన రైతులకు రుణమాఫీ తప్పకుండ చేసి తీరుతామని చెప్పారు.బిఆర్ఎస్, బీజేపీ నాయకులు అబద్దాలు చెప్పుకుంటూ బ్రతుకుతున్నారు, ప్రజా ప్రభుత్వం పై నిందలు వేయడం బిఆర్ఎస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని విమర్శలు గుప్పించారు.పార్టీ కోసం పని చేసిన వారికి స్థానిక ఎన్నికల్లో తప్పకుండ గుర్తింపు ఉంటదన్నారు.కార్యకర్తలు కొత్త పాత అనే తేడా లేకుండా ఐకమత్యంతో కలిసి పని చేయాలి సూచించారు.

-కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక నమ్మకం
-పూరి గుడిసెలో వుండే కార్యకర్తకు చైర్మన్ అవకాశం
-రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని, కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత తమపై ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక నమ్మకం అని,కార్యకర్తల కష్టమే ఇప్పుడు తాము అనుభవిస్తున్న ఈ పదవులు మీ మేలు జన్మలో మరవమని చెప్పారు.నాయకులను తయారు చేసే వాడే నిజమైన నాయకుడని,పూరి గుడిసెలో వుండే వెంకటయ్యకు మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించి ఎమ్మెల్యే నాగరాజు నిజమైన నాయకుడు అనిపించుకున్నాడని తెలిపారు.నాటి బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారుచేసి పోయారని,మార్కెట్ కమిటీల చైర్మన్ లకు వుండే చెక్ పవర్ కూడా లేకుండా చేసిన పాపం కల్వకుంట్ల పాలనది





అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ నిధులతో ఎస్సీలకు ఋణాలు అందజేస్తానని,ఎస్సీల ఆర్థిక అభివృద్ధికి కంకణ బద్ధుడిని అయి పని చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజా ప్రభుత్వం పై,ముఖ్యమంత్రి,ఎమ్మెల్యేలపై అసత్య ప్రచారాలు చేసే ప్రతిపక్ష నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.ఒకే కులం ఒకే గురుకులం అని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి సమీకృత గురుకులాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని అన్నారు.నాటి పాలకులు మాత్రం విద్యను వ్యాపారం చేసి పేదలకు విద్యను దూరం చేసే కుట్రలు పన్నారని ఆరోపించారు.రాబోయే రోజుల్లో కార్యకర్తలను రాజును చేసే పని ముఖ్యమంత్రి చేయబోతున్నాడని కార్యకర్తలు ధైర్యంగా పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.రుణమాఫీ కానీ రైతులకు డిసెంబర్ 9న రుణమాఫీ చేసి తీరుతామన్నారు. మార్కెట్ లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు.కాంగ్రెస్ రైతు ప్రభుత్వంలో రైతు కంట కన్నీరు పెట్టకూడదని రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోవాలన్నారు.కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని,కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే తన్ని తరుముడే జరుగుతుందని ప్రతిపక్ష పార్టీలకు హెచ్చరించారు.

-పంటకు 500 బోనస్ ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
-టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు

రైతులకు ఏక కాలంలో రెండు లక్షల పంట రుణమాఫీ చేయడమే కాక,రైతు పండించిన పంటకు 500 బోనస్ అందజేయడం దేశంలోనే ఎక్కడా లేదని, ఇది కేవలం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమని అన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల పక్షాన నిలిచి వారి సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు.మార్కెట్ లో పాలకవర్గ సభ్యులు రైతులకు శిక్షణ తరగతులు ఇప్పించి రైతులకు వ్యవసాయ సాగులో నూతన ఒరవడిని సృష్టించి,మార్కెట్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు ఎమ్మెల్యే నాగరాజు
-మార్కెట్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా
-మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్ట నష్టాలకు ఓర్చుకొని పని చేశానని తను పార్టీకి చేసిన సేవలను గుర్తించి,ఇచ్చిన మాటకు కట్టుబడి నాకు చైర్మన్ పదవిని కట్టబెట్టిన నాయకులు ఎమ్మెల్యే నాగరాజు అని అన్నారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీకి, ప్రభుత్వానికి రుణపడి ఉంటానని,అదేవిదంగా మార్కెట్ అభివృద్ధికి,రైతు సంక్షేమానికి కృషి చేస్తూ ప్రత్యేకతను చాటుకుంటానని అన్నారు.కేంద్రం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు నాడు బిఆర్ఎస్ మద్దతు పలికి నేడు రైతుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.నేడు ఎస్సీ,ఎస్టీలు బలహీన వర్గాల ప్రజలకు సమ న్యాయం దక్కుతుందంటే కారణం నాడు కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన వివిధ సంస్కరణలే అని అన్నారు.

-ప్రజలతో మమేకమై ఉంటేనే తగిన గుర్తింపు
-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

ప్రజలతో మమేకమై ఉంటేనే ప్రజల్లో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఉచిత విద్యుత్,రైతు రుణమాఫీ చేసి చూపించామని,వ్యవసాయం దండగ అన్న రోజుల్లోనే వ్యవసాయాన్ని పండగ చేసింది



కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.రైతులను ఆదుకునే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, నేడు గత పాలకులు చేసిన లక్షల కోట్ల రూపాయల అప్పులకు వడ్డీ కట్టేందుకు కూడా ప్రభుత్వం దగ్గర నిధులు లేకుండా దోచుకున్నారని అన్నారు.రైతులకు అందుబాటులో ఉంటూ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని కమిటీ సభ్యులకు సూచించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు అతిధులకు,నూతన పాలకవర్గ సభ్యులను పుష్ప గుచ్చాలు అందజేసి,గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, పీఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ,మున్సిపల్ కమిషనర్ సుదీర్ కుమార్,మైనారిటీ రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు,వర్ధన్నపేట,తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,జాటోతు హమ్యా నాయక్,వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మైస సురేష్,సీనియర్ నాయకులు పోశాల వెంకన్న, యువజన కాంగ్రెస్ నాయకులు పత్రి భాను ప్రసాద్,కుల్ల యాకాంతం,ప్రశాంత్,కట్ర్యాల గ్రామ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్, నాయకులు నాంపల్లి రవి,తీగల సునీతా,గజ్జెల సదయ్య,కొండేటి మధుకర్,కందిక ఎల్లస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# షీటీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన






**-సూర్యాపేట టౌన్ పీఏస్ పరిది.**

**సూర్యాపేట తరంగాలు**

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, సూర్యాపేట షీ టీం మహిళా ఎస్ ఐ నీలిమ గారు, సూర్యాపేట పట్టణం లోని శ్రీరామ్ నగర్ కాలనీ లోని సాయి గౌతమి జూనియర్ కళాశాలలో సుమారు 400 మంది విద్యార్థిని, విద్యార్థులకు షీ టీమ్స్ , సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. షీ టీం మహిళా ఎస్ ఐ నీలిమ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్ఠంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో, వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్ పెట్టుకోవాలని అన్నారు.మహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని, ఆకతాయిలా ఆటలు సాగవని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలియజేశారు అదేవిధంగా ఆత్మ రక్షణ కొరకు మెలుకువలు నేర్చు కోవాలన్నారుఎవరైనా మీ ఆత్మగౌరవాన్ని భంగపరిచినట్లయితే షీ టీం నెంబర్ 8712686056 కు సమాచార తెలియజేయవచ్చు అన్నారు.టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారు.ఈ కార్యక్రమం నందు షీ టీమ్స్ ఏఎస్ఐ సాలయ్య, సాయి గౌతమి కళాశాల ప్రిన్సిపల్ యరగాని లక్ష్మయ్య, మహిళా సాధికారత కేంద్రంనుంచి రేవతి, వినోద్, తేజస్విని, మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో బుధవారం మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కల్యాణ మహోత్సవం భక్త కొటి జనుల మధ్య అంగరంగ వైభవంగా కనుల పండుగ కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి నరేష్ కుమార్ రెడ్డి ధర్మకర్తలు ఆలయ కార్యనిర్వాహణాధికారి సల్వాద్రి మోహన్ బాబు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి..

**-సూర్యాపేటలో మొత్తం 30 సెంటర్లు ఏర్పాటు చేశాం**

**-8951 అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు**

**-సూపర్ ఇంటెండెంట్ బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు అవగాహన కల్పించిన జిల్లా -అదనపు ఎస్పీ మేక నాగేశ్వర రావు**





**సూర్యాపేట తరంగాలు**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ -III పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో చీఫ్ సూపర్ ఇంటెండెంట్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు రూట్ ఆఫీసర్లు కు రీజనల్ కోఆర్డినేటర్ ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వెంకటేశులుతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 17 ,18 తేదీలలో నిర్వహించే గ్రూప్ III పరీక్షకు సూర్యాపేటలో మొత్తం 30 పరీక్ష కేంద్రాలు ఉండగా 8951 విద్యార్థులు పరీక్ష కు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రానికి అనుమతించేటప్పుడు విద్యార్థుల హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డును తనిఖీ చేసి పంపాలని పేర్కొన్నారు . మొత్తం 68 బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ల ను అందుబాటులో ఉంచామని ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ తీసుకోవాలని సూచించారు. ప్రతి కేంద్రంలో ఫర్నిచర్ ,త్రాగునీరు మెడికల్ కిట్ అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎలక్ట్రానిక్స్ వస్తువులకు అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని గుర్తు చేశారు.

# రామన్నపేట ఆసుపత్రి సూపరింటెండెంట్ గా సివిల్ సర్జన్ డాక్టర్ ఈశ్వర్ కు బాధ్యతలు





**రామన్నపేట తరంగాలు**

రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ గా డాక్టర్ టి. ఈశ్వర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆస్పత్రి సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బి. వీరన్న ఆరోగ్య కారణాల రీత్య తమ బాధ్యతలను ఆసుపత్రిలో, సీనియర్ డాక్టర్ గా పనిచేస్తున్న సివిల్ సర్జన్ డాక్టర్ ఈశ్వర్ కు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈశ్వర్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో, ఉంటూ సేవలు అందిస్తానని, తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.


# త్వరలో బిజెపి 119 అసెంబ్లీ నియోజకవర్గంలలో పాదయాత్ర



**హైదరాబాద్ తరంగాలు**

బుధవారం రోజున బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాబోయే రోజుల్లో 119 అసెంబ్లీ నియోజకవర్గంలలో పాదయాత్ర చేయాలని సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ప్రేమేందర్ రెడ్డి, దుగ్గల్ల ప్రదీప్ కుమార్, కాసం వెంకటేశ్వర్లు, ప్రకాష్ రెడ్డి, కొల్లి మాధవి, వీరేందర్ గౌడ్, శ్రీవర్ధన్ రెడ్డి, సుభాష్,బొక్క బాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, భరత్ గౌడ్, ఆనంద్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత



**వర్ధన్నపేట, నవంబర్13(తరంగాలు):**

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యంను ఐనవోలు పోలీసులు పట్టుకున్నట్లు ఎస్ఐ పస్తం శ్రీనివాస్ తెలిపారు.బుధవారం మండలంలోని పంతిని గ్రామ శివారులో ఒక ఆటో రిక్షాలో ఎలాంటి అనుమతులు లేని పిడిఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఐనవోలు ఎస్ఐ పస్తం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహించారు.అదే సమయంలో నయారా పెట్రోల్ పంప్ ముందు ఒక ఆటో అనుమానాస్పదంగా ఉండి దానిలో తెల్లని యూరియా సంచులు కలిగి ఉండగా ఆ ఆటోను ఆపి అందులో ఉన్న పిడిఎస్ బియాన్ని సుమారుగా 5 క్వింటాల వరకు స్వాధీన పరుచుకుని అటో డ్రైవర్,ఆటోపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.


# వరి ధాన్యం కొనుగోలు రవాణా కు ఆటంకాలు లేకుండా చూడాలి

**-మంత్రి ప్రభాకర్**

**-రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ కు ఆదేశం**

**-వరి ధాన్యం కొనుగోలు రవాణా కు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి**

**-జిల్లా కలెక్టర్లు- రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచన**



**హైదరాబాద్ తరంగాలు**

తెలంగాణ వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ లో రవాణా శాఖ కు సంబంధించిన లారీలు ఇతర వాహనాలు ఇబ్బంది లేకుండా స్థానిక జిల్లా రవాణా అధికారులు & కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలని రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ ను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద వాహనాల కొరత లేకుండా రవాణా శాఖ తీసుకుంటున్న చర్యల పై అధికారులతో చర్చించి . జిల్లా కలెక్టర్లు స్థానిక రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి ప్రభాకర్ సూచించారు . ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు . కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడానికి వాహనాల కొరత లేకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులకు మంత్రి ప్రభాకర్ ఆదేశించారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకి బీసీ అభ్యర్థులను నియమించాలి..

**-తిరుమలగిరి అశోక్ బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 13(తరంగాలు)**
త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి బీసీ అభ్యర్థులని నియమించాలని కోరుతూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీలకు అవకాశం కల్పించాలి. ఉపాధ్యాయ ఎన్నికలలో అత్యధికంగా బీసీ ఓట్లే ఉన్నప్పటికీ కూడా కొన్ని ఉపాధ్యాయ సంఘాలు అగ్రవర్ణాలకి అవకాశం కల్పిస్తూ ఉండడం బాధాకరం ఎందుకంటే మూడు ఉమ్మడి జిల్లాలలో అత్యధికంగా బీసీ ఓట్లు ఉన్నప్పటికీ కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీసీ అభ్యర్థిని ఎందుకు నియమించట్లేదని ఆయన ప్రశ్నించారు బీసీలను అన్ని రంగాలలో అణచివేస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారు బీసీలను నేటికీ విద్య, ఉద్యోగ,రాజకీయ సామాజిక రంగాల్లో అనగ తొక్కుతూ బీసీల ఓట్లతో గద్దెనెక్కి పార్టీలు ఉపాధ్యాయ సంఘాలు బీసీ అభ్యర్థులను ఎందుకు చిన్నచూపు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీ అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికలకు పనికిరారా అని ఆయన హెచ్చరించారు త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులకు కాకుండా అగ్రవర్ణాలకు అవకాశం కల్పిస్తే బీసీ సంఘాల నుండి అభ్యర్థిని నియమించి గెలిపించుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి గంగాధర్, గోవాడ కిరణ్, పర్సనబోయిన అనిల్, సైదులు, శంకర్, రమణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## టీజీపిఎస్సీ చైర్మన్ గా బీసీలకి అవకాశం కల్పించాలి

**-కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని నిరూపించుకోవాలి..లింగంగౌడ్**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 13(తరంగాలు)**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిసెంబర్ 3న పదవీ కాలం పూర్తవుతున్న సంధర్భంగా నూతన చైర్మన్ గా బీసీలకి అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నేటి వరకు మంత్రుల నుండి కార్పొరేషన్ చైర్మన్ ల వరకు కేవలం ఒకే సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు అరకొర పదవులు మాత్రమే కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఒక ప్రక్క దేశమంతా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాట దక్కాలని కాలికి బలపం కట్టుకొని తిరుగుతుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ ఒకే ఒక కులానికి అన్ని పదవులు కేటాయిస్తూ సగానికి పైగా ఉన్న బీసీలను విస్మరిస్తున్నారని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని నిరూపించుకోవాలంటే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించాలని లింగంగౌడ్ కోరారు.

## వరమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు..



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 13(తరంగాలు)**
మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఒంటెద్దు రవీందర్ రెడ్డి సతీమణి ఒంటెద్దు వరమ్మ మరణించిన విషయం తెలుసుకొని, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు వారి వెంట మరియు ఊట్లపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొనకంచి చంద్రశేఖర రావు, ఎంపీటీసీ నకర కంటి వెంకన్న, పోట్ల వెంకటేశ్వర్లు, మాది నేటి నరసింహారావు, కొనకంచి నరసింహారావు, కొండబోయిన శ్రీనివాస్, సుంకరి రమణ, మాతంగి రవి, నకర కంటి గోపి తదితరులు ఉన్నారు.

## 738వ రోజు అల్పాహార కార్యక్రమం..



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 13(తరంగాలు)**
మిర్యాలగూడ లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320E ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ విల్స్ ఎల్ సి ఎం ఎల్ జి వనిత డైమండ్ ద్వారా వర్షిని గుప్తా పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు లయన్ స్వప్న మధు వైస్ ప్రెసిడెంట్ రాజేష్ పుట్టినరోజు సందర్భంగా లైన్ మంగతాయి జాయింట్ సెక్రటరీ దాతృత్వం వహించడం జరిగింది.ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 300 మందికి పైగా అవసరార్థులకు ఉచిత అల్పహార పంపిణీ చేయడము జరిగింది. అరటి పళ్ళు కేకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ లీడర్స్ బియ్యం నాయుడు, కోలా సైదులు, సింగు రాంబాబు, శంకర్ రెడ్డి, రామ్ రెడ్డి, సామా శ్రీనివాస్, గట్టు వెంకటేశ్వర్లు, వనిత డైమండ్ క్లబ్ లీడర్స్ మాశెట్టి గీత, సేవిత, మంగతాయారు, విజయ, మాధవి తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ బిల్డింగ్ వర్క్ ను పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలి

**-ఆదర్శ పాఠశాలలో బాలుర మూత్రశాలలు ఏర్పాటు చేయాలి**

**-వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని లోతుకుంట గ్రామంలోఉన్న ఆదర్శ పాఠశాలను సందర్శించి పాఠశాలలోని సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన మోడల్ స్కూళ్ల బిల్డింగ్ వర్క్ లను పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలన్నారు, బిల్డింగ్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేయకముందే ప్రారంభించడం వలన తరగతి గదిలో టీచర్లు క్లాస్ బోధిస్తున్న సందర్భంలోనే కోతులు వస్తూ విద్యార్థులను ఉపాధ్యాయులను భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. అదేవిధంగా మోడల్ స్కూల్ లోని బాలుర మూత్రశాలలు లేక విద్యార్థులు ఆరుబయటకు వెళ్లాల్సి వస్తుందన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలలోని మూత్రశాలలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మైసోల్ల నరేందర్ ఎండి ఫర్దిన్ వనం భాను వినయ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## నవదంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు..




**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 13(తరంగాలు)**
దామరచర్ల గ్రామానికి చెందిన దామెర సూర్యనారాయణ కూతురి వివాహం దామరచర్ల గ్రామంలో గల బాలాజీ ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా బంధుమిత్రుల నడుమ జరిగింది. ఇట్టి వివాహ వేడుకకు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే & బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట తాజా మాజీ జడ్పిటిసి ఆంగోతు లలిత హాతిరాం నాయక్, రఫీ, సోము సైదిరెడ్డి, కొనకాంచి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అల్లుడి పెళ్లికి హాజరైన బిఆర్ఎస్ నాయకులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అల్లుడి వివాహ కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ లు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

## ఆత్మకూరు(ఎం)వాసి జెట్ట రవీందర్ కి డాక్టరేట్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ**
గ్రామీణ పేద కుటుంబంలో పుట్టి విద్యా,వినయాలు ప్రభుత్వ పాఠశాలలో నేర్చి రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ , ప్రొద్దుటూరు, కడప జిల్లాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో రెండవ (2)ర్యాంకు సాధించి ఉస్మానియా వేదికనా మాస్టర్ ఆఫ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసి యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ వారు నిర్వహించే జాతీయ స్థాయి నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ ఉత్తీర్ణత సాధించి ఉస్మానియా యూనివర్సిటీ వ్యాయామ విద్య విభాగంలో పిహెచ్డీ అడ్మిషన్ పొంది సీనియర్ ప్రొఫెసర్ బీ సునీల్ కుమార్ పర్యవేక్షణలొ "ఏ కంపారేటివ్ స్టడీ ఆన్ ఫిజికల్ ఫిట్నెస్ అమాంగ్ ది కబడ్డీ అండ్ ఖో ఖో బాయ్స్ బిట్వీన్ ది ఏజ్ గ్రూప్ 14-16 ఇయర్స్ ఇన్ తెలంగాణ స్టేట్" అను అంశంను ఎంచుకొని,అధ్యయన పత్రాలు సమర్పించడం జరిగింది. దానిని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు విద్య లో అత్యున్నతమైన పట్టా అయిన డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పిహెచ్డీ)ని ప్రకటించడం జరిగింది. ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెర్ల గ్రామంలో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్ )గా పనిచేస్తున్నారు. ఈ పరిశోధన పూర్తి చేయడం లో సహకరించిన ప్రొఫెసర్ ఎల్బీ లక్ష్మీ కాంత్ రాథోడ్ మాజీ వీసీ పాలమూరు యూనివర్సిటీ , ప్రొఫెసర్ రాజేష్ కుమార్ డీన్ ఫాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ దీప్లా ఐయుటి సెక్రెటరీ,ఎండీ ఇమ్రాన్ గవర్నమెంట్ లెక్చరర్ జిసిపిఈ కుటుంబ సభ్యులు, మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ ఉపాధ్యాయులందరికీ వీడుకోలు సమావేశం



**తరంగాలుప్రతినిధిజఫర్గడ్ :**
మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలో పూర్వ ఉపాధ్యాయులందరికీ వీడుకోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షులు డాక్టర్ కె శ్రీకాంత్ ప్రత్యేక ఆహ్వానితులు ప్రిన్సిపాల్ శ్రీదేవులపల్లి శ్రీకాంత్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది. బదిలీపై వెళ్లినటువంటి పాతఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,నూతన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ పిల్లలు తమ యొక్క భవిష్యత్తుని సరైన మార్గంలో తీర్చిదిద్దుకోవాలని నడుచుకోవాలని మంచి విద్యార్థులుగా తయారు కావాలని పాఠశాలకు మరియు జనగామ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**-అర్పించిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో పద్మ వీభూషన్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు 22వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ తొలిపొద్దు కాళోజి నారాయణ రావు అన్నారు. తెలంగాణ వాడుక భాషలో రచనలు చేసి సాహిత్య రంగంలో విశేష కృషి చేశారన్నారు. తెలంగాణ భాషను,యాసను ఆదరించాలని చెప్పిన ఆయన కవితలు ఇప్పుడు మనకు ఆదర్శంగా మారాయన్నారు. పుట్టుక నీది,చావు నీది బ్రతుకంతా దేశానిదని చెప్పిన గొప్ప మహనీయుడు కాళోజి అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్,యాదగిరిగుట్ట పట్టణ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# నగర ప్రజలకు అనువైన ఈవీ స్కూటర్ ఇదే..



దాదాపు అన్ని ద్విచక్ర వాహనాల కంపెనీలూ ఈ విభాగంలోకి ఎంట్రీ ఇచ్చాయి. ఈ నేపథ్యంలో జెలియో ఈబైక్స్ కంపెనీ తన ఎక్స్ మెన్ 2.0 ఎలక్ట్రిక్ స్కూటర్ ను మార్కెట్ లోకి విడుదల చేసింది. జెలియో ఈబైక్స్ తన ఎక్స్ మెన్ సిరిస్ లోని అప్ గ్రేటెడ్ వెర్షన్ ఎక్స్ మెన్ 2.0 ఎలక్ట్రిక్ స్కూటర్ ను నవంబర్ 12వ తేదీన విడుదల చేసింది. ముఖ్యంగా నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా దీన్ని రూపొందించింది. ఈ కొత్త స్కూటర్ స్పెషల్ లుక్ తో ఆకట్టుకుంటోంది. రెండు రకాల బ్యాటరీ ఎంపికలు, నాలుగు వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. లెడ్ యాసిడ్ వేరియంట్ 60వీ 32 ఏహెచ్ రూ.71,500కు, 7వీ 32ఏహెచ్ రూ.74 వేలు పలుకుతోంది. అలాగే లిథియం – అయాన్ వేరియంట్ లో 60వీ 30 ఏహెచ్ ధరను రూ.87,500, 74వీ32ఏహెచ్ ధరను రూ.91,500గా నిర్ణయించారుఎక్స్ మెన్ 2.0 ఎలక్ట్రిక్ స్కూటర్ గరిష్ట వేగం గంటకు 25 కిలోమీటర్లు మాత్రమే. ఒక్కసారి చార్జింగ్ చేస్తే దాదాపు వంది కిలోమీటర్లు పరుగులు పెడుతుంది. 60/72వీ బీఎల్డీసీ మోటార్లను దీనిలో అమర్చారు. ఒక్కసారి చార్జింగ్ చేయడానికి 1.5 యూనిట్ల విద్యుత్ ఖర్చవుతుంది. ఈ స్కూటర్ బరువు 90 కిలోలు, అలాగే 180 కేజీల వరకూ బరువును మోస్తుంది. లెడ్ యాసిడ్ బ్యాటరీని చార్జింగ్ చేయడానికి 8 నుంచి 10 గంటలు, లిథియం – అయాన్ వేరియంట్ చార్జింగ్ కు 4 నుంచి 5 గంటల సమయం పడుతుంది. బ్యాటరీకి ఏడాది లేదా పది వేల కిలోమీటర్ల వరకూ వారంటీని ఇస్తున్నారు. అలాగే గ్రీన్, వైట్, సిల్వర్, రెడ్ కలర్లలో ఈ స్కూటర్ విడులైంది.

ఎక్స్ మెన్ 2.0 లో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఫ్రంట్ మరియు రియర్ డిస్క్ బ్రేకులు, ముందు అల్లాయ్ వీల్స్, వెనుక హబ్ మోటారు ఏర్పాటు చేశారు. స్కూటర్ ముందు భాగంలో టెలిస్కోపిక్, వెనుక స్ప్రింగ్– లోడెడ్ షాక్ అబ్జర్వర్లు అమర్చారు. ఇక యాంటి థెఫ్ట్ అలారం, సెంట్రల్ లాకింగ్, రివర్స్ గేర్, పార్కింగ్ స్విచ్, యూఎస్ బీ చార్జర్, డిజిటల్ డిస్ ప్లే తదితర అదనపు ఫీచర్లు ఉన్నాయి. ఎక్స్ మెన్ 2.0 స్కూటర్ గరిష్ట వేగంతో తక్కువగా ఉన్నప్పటికీ సమర్ధవంతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా పట్టణాల్లోని ట్రాఫిక్ లో సులభంగా ప్రయాణం చేయవచ్చు. ధర తక్కువగా ఉండడంతో పాటు అనేక ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. తక్కువ స్పీడ్ గల ఎలక్ట్రిక్ స్కూటర్ విభాగంలో మంచి గుర్తింపు లభిస్తుందని భావిస్తున్నారు.

# తగ్గిన బంగారం ధరలు..

## వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



బంగారం వెండి కొనుగోలు చేయాలనుకుంటున్నారా? అయితే మీకు గుడ్ న్యూస్.. ఇటీవల రికార్డు గరిష్టాలకు చేరుకున్న బంగారం ప్రస్తుతం స్థిరీకరణకు గురవుతోంది. దీపావళికి ముందు బంగారం, వెండి రేట్లు భారీగా పెరిగి ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుకున్నాయి. ప్రస్తుతం క్రమంగా తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో నేడు (నవంబర్ 13న) ఉదయం 7.00 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 77, 280కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 77, 430కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 70, 990కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77, 280కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 70, 840కి చేరింది. వెండి ధరలు కేజీకి వంద రూపాయలు తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

–ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 77, 430కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 70, 990కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77, 280కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 70, 840కి చేరింది. వెండి ధరలు కేజీకి వంద రూపాయలు తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

# 2025-డస్టర్‌తో భారత్ మార్కెట్లోకి త్వరలో రెనాల్ట్ ఎంట్రీ..!




ప్రముఖ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ తన కంపాక్ట్ ఎస్‌యూవీ డస్టర్ మోడల్ కారును వచ్చే ఏడాది భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ప్రస్తుతం ఇండియన్ రోడ్లపై ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారు. రెనాల్ట్ గ్లోబల్ మోడల్ కార్లు సాండెరో , లొగాన్ మోడల్ కార్ల మాదిరిగా 2024 డస్టర్ కంపెనీ సీఎంఎఫ్–బీ ప్లాట్‌ఫామ్‌పై రూపుదిద్దుకున్నది. భారత్ మోడల్ రెనాల్ట్ డస్టర్ పూర్తిగా లోకల్ పరిస్థితులతోపాటు ఇతర కార్లతో పోటీ పడుతుంది. కొత్త డస్టర్ కారులో ప్యాసింజర్లకూ, లగేజీ రూమ్‌కూ మరింత స్పేస్ కల్పిస్తుంది. పాత మోడల్ కారు కంటే కొత్త డస్టర్ కారు పొడవుగా ఉంటుంది. 4340 మిమీ పొడవు, వీల్ బేస్ 2657 ఎంఎం కలిగి ఉంటుంది. న్యూ రెనాల్ట్ డస్టర్ ఐదు డ్రైవింగ్ మోడ్స్ (ఆటో, స్నో, మడ్/ శాండ్, ఆఫ్ రోడ్, ఎకో)తోపాటు 4ఐ4 టెరైన్ కంట్రోల్ కలిగి ఉంటుందని భావిస్తున్నారు. గ్లోబల్ మోడల్ డస్టర్ వై–షేప్డ్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, రీ డిజైన్డ్ బంపర్ విత్ వెర్టికల్ ఎయిర్ వెంట్స్, ఇంటిగ్రేటెడ్ రౌండ్ ఫాగ్ లాంప్స్, రేర్ లో వై–షేప్డ్ టెయిల్ లైట్స్, రివైజ్డ్ బంపర్ ఉంటాయి. గ్లోబల్ మార్కెట్లో 2024 డస్టర్ మూడు ఇంజిన్ ఆప్షన్లలో అందుబాటులో ఉంది. 1.6 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ విత్ టూ ఎలక్ట్రిక్ మోటార్స్ అండ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 140 బీహెచ్పీ విద్యుత్, 148 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. లీటర్ పెట్రోల్ మీద 24.5 కి.మీ మైలేజీ ఇస్తుంది. 1.2 కిలోవాట్ల బ్యాటరీ యూనిట్ ఉంటుంది. బ్రేక్ రీజనరేషన్‌తో బ్యాటరీ రీచార్జ్ అవుతుంది. ఎలక్ట్రిక్ పవర్‌తో ఇంజిన్ స్టార్టవుతుంది. మిల్లర్ సైకిల్‌పై 1.2 లీటర్ల – 3 సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ విత్ 48వాట్ల ఎలక్ట్రిక్ మోటార్ తో వస్తుంది. 6–స్పీడ్ గేర్ బాక్స్ తో నడుస్తుందీ ఇంజిన్. భారత్ లోనూ ఇదే ఇంజిన్ తో వస్తుందని భావిస్తున్నారు. ఇక గ్లోబల్ మార్కెట్లో ఎల్పీజీ – పెట్రోల్ వర్షన్ ఇంజిన్ కూడా ఉంటుంది. పెట్రోల్, ఎల్పీజీ గ్యాస్ ట్యాంకుల్లో 50 లీటర్ల కెపాసిటీ ఉంటుంది. అయితే, భారత్ మార్కెట్లో ఈ ఇంజిన్ తో రెనాల్ట్ డస్టర్ – 2025 మోడల్ కారు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు.

# మొండికేస్తే పాకిస్థాన్ బోర్డుకే నష్టం..

## 548 కోట్లు హుష్‌కాకి..!





వచ్చే ఏడాది జరగాల్సిన చాంపియన్స్ ట్రోఫీపై గందరగోళం నెలకొంది. పాకిస్థాన్‌కు భారత జట్టు వెళ్లే పరిస్థితులు కనిపించకపోవడం.. హైబ్రిడ్ మోడల్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (%భూజదీ%) ససేమిరా అంటుండమే అందుకు కారణం. దాంతో, అంతర్జాతీయ క్రికెట్ మండలి నవంబర్ 11న జరగాల్సిన చాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్‌ను రద్దు చేసింది. ఆ మరునాడే బీసీసీఐ అభ్యంతరాలు ఏంటో మాకు చెప్పండి అంటూ ఐసీసీని పీసీబీ కోరింది.ఒకవేళ హైబ్రిడ్ మోడల్‌కు పీసీబీ అంగీకరించకుంటే దక్షిణాఫ్రికాలో టోర్నీని జరిపేందుకు ఐసీసీ ఆలోచలన చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎటు చూసినా పాక్ బోర్డుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్టే. చాంపియన్స్ ట్రోఫీ 2025 ఆతిథ్యం హక్కులు దక్కించుకున్న పాకిస్థాన్ ఆ దిశగా ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఈ టోర్నీని సజావుగా నిర్వహించడం కోసం ఐసీసీ ఆ దేశ బోర్డుకు రూ.548 కోట్లు కేటాయించిందిదాంతో, సొంతగడ్డపై చాంపియన్స్ ట్రోఫీని విజయవంతంగా పూర్తి చేసి భారీగా డబ్బులు సమకూర్చుకోవాలి అనుకున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అనుకుంది. కానీ, బీసీసీఐ ఇచ్చిన షాక్‌తో అంతా రివర్స్ అయింది. హైబ్రిడ్ మోడల్‌కు ఓకే చెబితేనే పాక్‌లో చాంపియన్స్ ట్రోఫీ జరిగే వీలుంది. దీంతో.. ఇప్పుడు ఆడకత్తెరలో పోక చెక్కలా తయారైంది మొహ్సిన్ నఖ్వీ బృందం పరిస్థితి.

**–కాదని పీసీబీ మొండికేస్తే**

ఇప్పుడు పీసీబీ ముందున్న దారి ఒక్కటే. అంతర్జాతీయ క్రికెట్ మండలి సూచించినట్టు హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించాలి. అప్పుడు భారత జట్టు మ్యాచ్‌లు తటస్థ వేదికైన యూఏఈలో జరుగుతాయి. అలా కాదని పీసీబీ మొండికేస్తే టోర్నీని దక్షిణాఫ్రికాకు తరలించేందుకు ఐసీసీ సిద్దంగా ఉంది. అదే జరిగితే మెగా టోర్నీ ఆతిథ్యం కింద పీసీబీకి ఐసీసీ కేటాయించిన రూ.548 కోట్లు హుష్‌కాకి అయినట్టే.ఆ డబ్బులతో టోర్నీని నిర్వహించడంతో పాటు దేశంలోని స్టేడియాల మరమ్మతులతో పాటు ఆదాయం పెంచుకోవాలనుకున్న పీసీబీ ఆశలు ఆడియాశలు అయినట్టే. షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చాంపియన్స్ ట్రోఫీ జరగాలి. కానీ, ప్రస్తుతం నెలకొల్న అనిశ్చితి కారణంగా వేదిక ఖరారైన తర్వాతే పూర్తి స్థాయి షెడ్యూల్‌ను ఐసీసీ విడుదల చేయనుందని సమాచారం.

# విధ్వంసక ఆల్‌రౌండర్‌కు గాయం..

## మళ్లీ జట్టులోకి సీనియర్ పేసర్



తొలి రెండు టీ20ల్లో ఇంగ్లండ్ చేతిలో ఓడిపోయిన వెస్టిండీస్‌కు భారీ షాక్. సిరీస్‌లో కీలకమైన మూడో మ్యాచ్‌తో పాటు సిరీస్ మొత్తానికి స్టార్ ఆల్‌రౌండర్ ఆండ్రూ రస్సెల్ దూరమయ్యాడు. ఎడమ మోకాలి గాయంతో బాధ పడుతున్న రస్సెల్‌కు విశ్రాంతి ఇవ్వడం అనివార్యమైంది. దాంతో, విండీస్ సెలెక్టర్లు అతడి స్థానంలో షమర్ స్ప్రింగర్‌ను స్క్వాడ్‌లోకి తీసుకున్నారు.ఇక.. వన్డే సిరీస్‌లో దురుసు ప్రవర్తనతో రెండు మ్యాచ్‌ల నిషేధానికి గురైన సీనియర్ పేసర్ అల్జారీ జోసెఫ్ (%భూాశ్రీఓఖితీతీఱ జీశీంవజూష్ట్ర%) మళ్లీ జట్టుతో కలిశాడు. యువ పేసర్ షమర్ జోసెఫ్ స్థానంలో అల్జారీ విండీస్ స్క్వాడ్‌లోకి వచ్చాడు.

**విండీస్‌కు చావోరేవో**

వన్డే సిరీస్ గెలుపొందిన కరేబియన్ జట్టుకు ఇంగ్లండ్ పెద్ద ఝలక్ ఇచ్చింది. కెప్టెన్ జోస్ బట్లర్, ఆల్‌రౌండర్ లివింగ్‌స్టోన్‌ల మెరుపులతో వరుసగా రెండు టీ20ల్లో విజయదుందుభి మోగించింది. దాంతో, ఇక సిరీస్ కాపాడుకోవాలంటే చివరి మూడు మ్యాచుల్లో వెస్టిండీస్ కచ్చితంగా గెలవాలి.

## స్పోర్ట్స్

# కోచ్‌గా 'పాలబుగ్గల' పార్థీవ్..

## గుజరాత్ బ్యాటింగ్ అదిరిపోయేనా..?:




మాజీ చాంపియన గుజరాత్ టైటాన్స్ 18వ సీజన్‌లో టైటిల్ లక్ష్యంగా సిద్ధమవుతోంది. యువకెరటం శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని జట్టును గాడిన పెట్టేందుకు యాజమాన్యం కొత్త బ్యాటింగ్ కోచ్‌ను నియమించింది. మీడియాలో వస్తున్న కథనాలను నిజం చేస్తూ భారత జట్టు మాజీ వికెట్ కీపర్ పార్థీవ్ పటేల్ కు అసిస్టెంట్, బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలు అప్పగించింది.ఐపీఎల్‌లో ఆటగాడిగా, ఆపై టాలెంట్ స్కౌట్‌గా ముంబై ఇండియన్స్ జట్టుకు సేవలందించిన పార్థీవ్ ఇక గుజరాత్ బ్యాటింగ్ యూనిట్‌ను చక్కదిద్దనున్నాడు. 'భారత జట్టు వికెట్ కీపర్‌గా, బ్యాటర్‌గా పార్థీవ్ పటేల్‌కు 17 ఏండ్ల సుదీర్ఘ అనుభవం ఉంది. అతడి అనుభవం, తెలివితేటలను జట్టుకు ఎంతో ఉపయోగపడతాయి అని పార్థీవ్ పటేల్ నియామకాన్ని ఖరారు చేస్తూ గుజరాత్ ఫ్రాంచైజీ ఎక్స్‌లో అధికారికంగా పోస్ట్ పెట్టింది.గుజరాత్ టైటాన్స్ 18వ సీజన్‌కు సన్నద్ధం అవుతున్న వేళ పార్థీవ్ పటేల్ అనుభవం ఆ జట్టుకు ఎంతో ఉపకరించనుంది. పరిస్థితులను వేగంగా అర్థం చేసుకోగల పార్థీవ్.. యువక్రికెటర్లకు మార్గనిర్దేశనం చేయగలడు. అతడి రాకతో గుజరాత్ కోచింగ్ సిబ్బంది బలంగా మారనుంది అని గుజరాత్ వెల్లడించింది. పాలబుగ్గల పార్థీవ్‌కు భారత పిచ్‌లపై చక్కని అవగాహన ఉంది. అతడు 2018లో చివరిసారిగా ఐపీఎల్ ఆడాడు. ఆపై బ్యాటింగ్ కన్సల్టెంట్, కోచ్, టాలెంట్ స్కౌట్.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించాడు.

**అరంగేట్రంలోనే కప్**

ఐపీఎల్ అరంగేట్రంలోనే కప్ కొట్టిన గుజరాత్ మరుసటి ఏడాదీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తొలిసారి కప్ అందించిన కెప్టెన్ హార్దిక్ పాండ్యా మరోసారి తన మ్యాజిక్ చేసినా జట్టుకు ట్రోఫీ మాత్రం దక్కలేదు. అంతలోనే ముంబై ఇండియన్స్ అతడిని కొనేసి.. కెప్టెన్సీ అప్పగించింది. ఆ పరిస్థితుల్లో గుజరాత్‌కు యువకెరటం శుభ్‌మన్ గిల్ పెద్ద దిక్కయ్యాడు.కెప్టెన్‌గా అనుభవం లేని గిల్ సారథ్యంలో గుజరాత్ 17వ సీజన్‌లో ఆశించిన స్థాయిలో ఆడలేదు. సీనియర్ పేసర్ మహ్మద్ షమీ లేకపోవడం.. ప్రధాన ఆటగాళ్లు సాహా, మిల్లర్, విజయ్ శంకర్‌లు విఫలమవ్వడం.. కెప్టెన్‌గా గిల్‌పై భారం పడడం.. ఇవన్నీ కలిసి గుజరాత్ ప్లే ఆఫ్స్ అవకాశాల్ని దెబ్బ తీశాయి. దాంతో, 18 వ సీజన్‌లో ట్రోఫీ లక్ష్యంగా గుజరాత్ వ్యూహాలు రచిస్తోంది. అందుకు తగ్గట్టే కోచింగ్ టీమ్‌ను బలోపేతం చేసుకుంటోంది.

MOVIES TIME


గురువారం 14 ,నవంబర్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper




# అందాలతో అదరగొట్టిన మంచు లక్ష్మి..

సీనియర్ నటుడు మోహన్ బాబు కూతురు మంచు లక్ష్మీ నటిగా, నిర్మాతగా ఇండస్ట్రీలో రాణిస్తున్న విషయం తెలిసిందే. అనగనగా ఓ ధీరుడు అనే సినిమాతో నటిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది మంచు లక్ష్మీ. ఈ సినిమాలో విలన్ గా చేసింది. అనగనగా ఓ ధీరుడు సినిమాలో నటనకు గాను ఉత్తమ విలన్ గా నందిపురస్కారం అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది ఈ అమ్మడు దొంగల ముఠా,ఊ..కొడతారా ఉలిక్కిపడతారా, కడలి, గుండెల్లో గోదారి, బుడుగు, లక్ష్మీ బాంబ్.. ఇలా చాలా సినిమాలు చేసింది. ఇక తెలుగు సినిమాలతో పాటు తమిళ్ మలయాళ భాషల్లోనూ నటించింది ఈ అమ్మడు. అలాగే వెబ్ సీరీస్ ల్లోనూ నటిస్తుంది మంచు లక్ష్మీ. ఇక ఈ బ్యూటీ సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది మంచు లక్ష్మీ. ఇదిలా ఉంటే ఈ మధ్య మంచు లక్ష్మీ షేర్ చేసే ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. కుర్ర హీరోయిన్స్ కుళ్ళుకునేలా ఫోటోలు షేర్ చేస్తుంది ఈ అందాల భామ. ,మంచు లక్ష్మీ తన గ్లామర్ తో నెటిజన్స్ ను అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా కొన్ని ఫోటోలు వదిలింది. ఈ ఫోటోలు కుర్రకారుకు కిర్రెక్కిస్తున్నాయి. ఈ స్టన్నింగ్ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.




# ముంబైలో అ సినిమా ప్రమోషన్స్.. తెలుగులో మాత్రం నిల్

వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్ మెంట్స్, ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్ తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మట్కా' నవంబర్ 14న ప్రేక్షకులు ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ దేశవ్యాప్తంగా బాగానే జరుగుతున్న తెలుగు రాష్ట్రాల్లో మాత్రం సరైన రెస్పాన్స్ కరువైంది. ఇంతకీ ఏమైందంటే.పాన్ ఇండియా రిలీజ్ నేపథ్యంలో 'మట్కా' హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ముంబైలో ప్రమోషన్స్ చేస్తూ బిజీగా ఉన్నాడు. మరోవైపు తెలుగులోనూ ఈ సినిమాకి తెలుగులోనూ భారీగా థియేటర్లు కేటాయించారు. కానీ.. ఈ సినిమాకి అడ్వాన్స్ బుకింగ్స్ పరంగా సరైన రెస్పాన్స్ కనిపించటం లేదు. వరుణ్ గత చిత్రాల ఎఫెక్ట్ ఈ సినిమాపై కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లో కూడా కేవలం 10% బుకింగ్స్ మాత్రమే జరిగాయి. ఆన్‌లైన్‌లో స్క్రీన్స్ అన్ని ఖాళీగా కనిపిస్తున్నాయి. కాగా వరుణ్ ఈ సినిమాలో నాలుగు షేడ్స్‌లో కనిపిస్తున్నాడు. మౌత్ టాక్ బాగుంటే ఈ సినిమా సూపర్ హిట్ అయ్యే ఛాన్సెస్ ఉన్నాయి 'మట్కా' పీరియాడిక్ డ్రామాగా సిద్ధమైంది. వరుణ్ నాలుగు భిన్నమైన గెటప్పుల్లో కనువిందు చేయనున్నారు. రతన్ ఖత్రి అనే గ్యాంబ్లర్ స్టోరీని ఆధారంగా చేసుకొని ఫిక్షనల్ కథ సిద్ధం చేశామని దర్శకుడు చెప్పారు. "వాసు అనే వ్యక్తి ప్రయాణమే ఈ కథ. 1958లో చిన్నతనంలోనే శరణార్థిగా బర్మా నుంచి వైజాగ్‌కు వస్తాడు. అక్కడి నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ 'మట్కా' కింగ్‌లా ఎలా మారాడనేది కథ"

# వరుస సినిమాలు ప్లాన్ చేసిన నేషనల్ క్రష్.!



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ప్రజెంట్ వరుస షూటింగ్స్‌తో బిజీగా ఉన్న ఈ బ్యూటీ వరుస రిలీజ్‌లకు రెడీ అవుతున్నారు.నెక్ట్స్ ఇయర్ ఏకంగా ఆరు రిలీజ్‌లు ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు నేషనల్ క్రష్. లాస్ట్ ఇయర్ రిలీజ్ అయిన యానిమల్ తరువాత స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న మళ్లీ తెర మీద కనిపించలేదు.అన్ని సినిమాలు షూటింగ్ స్టేజ్‌లోనే ఉండటంతో సిల్వర్ స్క్రీన్ మీద శ్రీవల్లికి కాస్త గ్యాప్ వచ్చింది. అందుకే అప్ కమింగ్ సినిమాలతో ఆ గ్యాప్‌ను కవర్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు రష్మిక.డిసెంబర్ 5న మరోసారి శ్రీవల్లిగా తెర మీద సందడి చేసేందుకు రెడీ అవుతున్నారు. మోస్ట్ అవెయిటెడ్ పాన్ ఇండియా మూవీ పుష్ప 2 ప్రమోషన్స్ ఆల్రెడీ స్టార్ట్ అయ్యాయి.డిసెంబర్‌లో ఈ క్రేజీ మూవీతో ఆడియన్స్ ముందుకు వస్తున్నారు రష్మిక. ఆ తరువాత బాలీవుడ్ మూవీ ఛావా రిలీజ్ కానుంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమాను నెక్ట్స్ ఇయర్ సమ్మర్‌లో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.ధనుష్, నాగార్జున లీడ్ రోల్‌లో తెరకెక్కుతున్న కుబేర సినిమాలోనూ రష్మిక హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా కూడా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.ఛావాతో పాటు బాలీవుడ్‌లో మరో రెండు ప్రాజెక్ట్స్ చేస్తున్నారు రష్మిక. సల్మాన్ ఖాన్ హీరోగా తెరకెక్కుతున్న సికందర్‌ను ఈద్‌కు రిలీజ్ చేస్తామని ఇప్పటికే ప్రకటించింది యూనిట్.స్త్రీ 2 మేకర్స్ రూపొందిస్తున్న హారర్ మూవీ థామ త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ సినిమాలన్ని కూడా వచ్చే ఏడాదే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాయి.



# కంగువా స్పెషల్ షోకు సర్కార్ అనుమతి

దర్శకుడు సిరుత్తై శివ – హీరో సూర్య కాంబినేషన్‌లో రూపొందిన 'కంగువా' చిత్రం ఈ నెల 14వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానున్న నేపథ్యంలో అదనపు ఆట (స్పెషల్ షో)కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రోజూ ప్రదర్శించే నాలుగు ఆటలతో పాటు అదనంగా మరో ఆట వేసేందుకు అంగీకారం తెలిపింది. అయితే, తొలి షో ఉదయం 9 గంటలకు, చివరి ఆట అర్ధరాత్రి 2 గంటల్లోపు ప్రదర్శించుకోవచ్చని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ్ఙానవేల్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ సహా ఏకంగా పదికిపైగా భాషల్లో విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్పెషల్ షో ప్రదర్శనకు అనుమతివ్వాలంటూ నిర్మాణ సంస్థ చేసిన విజ్ఞప్తికి తమిళ నాడు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఒక్క రోజు మాత్రమే అదనపు ఆట ప్రదర్శించుకునేందుకు అనుమతిచ్చింది. ఇటీవల ఏ సినిమాకు కూడా తమిళనాడు ప్రభుత్వం అదనపు షోలకు అనుమతి ఇవ్వలేదు. ఒక థియేటర్‌లో బెనిఫిట్ షో జరిగిన యాక్సిడెంట్ తర్వాత, తమిళనాడు ప్రభుత్వం అదనపు షోలకు అనుమతి నిరాకరిస్తూ వస్తోంది. పెద్ద హీరోలు రజనీకాంత్, కమల్ హాసన్, విజయ్ వంటి వారి సినిమాలకు కూడా అదనపు షోలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఇంతకు ముందు వచ్చిన విజయ్ 'ది గోట్' సినిమాకు మాత్రం ఉదయం 9 గంటల ఆటలకు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు సూర్య సినిమాకు ఉదయం 9 గంటల ఆటతో పాటు రాత్రి 2 గంటల లోపు మరో ఆటను ప్రదర్శించుకునేలా అనుమతి ఇవ్వడం విశేషం. అయితే, అనుమతి ఇచ్చినప్పటికీ అది ఒక్క రోజుకే పరిమితం చేయడం గమనార్హం. అలాగే ఎర్లీ మార్నింగ్ షోలకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఇదిలా ఉంటే, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రం 'కంగువా' తొలి ఆట తెల్లవారు జామున 4 గంటలకే ప్రదర్శించనున్నారు. తమిళనాడులో మాత్రం ఇలాంటి అనుమతి లభించలేదు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**